ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 10 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 112 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## త్వరితగతిన సీతారామ ప్రాజెక్ట్ పనులు



## జాతీయ రహదారుల నిర్మాణానికి
# పూర్తి సహకారం

**ఆటంకాలు ఉంటే తొలగించి సహకరిస్తాం**


**ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...**

**హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి**

**ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై9(అక్షరంన్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా







## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా
# తీర్చిదిద్దుతా

**పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం**

**పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే**

**ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది**

**మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ**



## రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

### దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే

**ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం**

**తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం**

**రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

న్యూఢిల్లీ,జూలై9: రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు.



## 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు
# రూ.కోటి సాయం

**కోటీశ్వరులను చేయాలన్న సిఎం సంకల్పం**

**సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం**

**సీజనల్ వ్యాధులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు**

**జల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష**

**హైదరాబాద్,జూలై9(అక్షరంన్యూస్):**

రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వనమహోత్సవం, మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై నేడు జిల్లా



## మహిళలకు హామీలిచ్చి
# మోసం చేస్తారా

**ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నా**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించిన కిషన్ రెడ్డి**



### వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ
## అమ్మవారి కళ్యాణోత్సవం

**అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**



## మహిళలు
## పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన సీతక్క**



## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దుతా

మాస్కో,జూలై9: రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అనినారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా

పోరాడింది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరించడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్భా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్‌కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ÷టైర్ జెట్ ÷ూజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

# రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని మాత్రం పాటించడం లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్

ఎంఎల్‌ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు 9 సార్లు అధికారం కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మా భారాస ఎమ్మెల్యేలను ఆరుగురిని లాగేసుకుంది. ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ సభ్యుడిని చేర్చుకుందని కేటీఆర్ అన్నారు. యాంటీ డిఫెక్షన్ లా తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. ఇప్పుడు వలసలను ప్రోత్సహించేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు ఆ హామీలనే మర్చిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాటినీ విస్మరించారన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణ మాఫీ చేస్తామని ప్రకటించారని.. ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అసెంబ్లీ స్పీకర్.. పార్టీ మారిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోకపోతే తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా మన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డాడని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని.. రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్‌ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు రూ.కోటి సాయం

కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటెందుకు లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే వరంగల్ లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో సరిపడ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్క ను జియోటాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటేందుకు జిల్లాలోని సీనియర్ అధికారులు దత్తత తీసుకోవాలని సూచించారు. ఎ÷-లాంటేషన్ సైట్లను జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్రంలో రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక బృందాలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని, రానున్న ఐదేళ్ళలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్య సాధనకు త్వరలోనే ఒక విధాన నిర్ణయం పత్రాన్ని విడుదల చేయనున్నట్టు సి.ఎస్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ ల తయారీ పనులను సకాలం లో పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. రెండో సెట్ యూనిఫామ్ ల పనులను కూడా త్వరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటు ను త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలి. ఇంకా అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం, ఈ నాటికి, 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్ లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీని జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో రైతు భరోసా సదస్సులను నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులకు ఆయా జిల్లాలోని రైతులు, రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో అతిసార, డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు సురక్షిత మార్గాలపై ప్రజలను చైతన్య పర్చడంతోపాటు, ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఇప్పటికీ, ఈ వ్యాధుల ఆనవాలు కన్పించిన జిల్లాల్లో మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో 24 / 7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు సంబంధించి అందిన ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఇప్పటికే, గత రెండున్నర యేళ్లుగా 57 వేల దరఖాస్తులకు పైగా జిల్లాల్లో పరిష్కారించారని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరించ దానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంలో గణనీయమైన పురోగతి ఉందని ప్రశంసించారు. మిగిలినవి రాబోయే 10 రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా మరింత సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20 వ తేదీ లోగా ఎట్టిపరిస్థితిలోనూ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఇప్పటికే, శాఖల వారీగా ఖాళీల వివరాలను ప్రకటించడం జరిగిందని, సంబంధిత ఫారాలను పొందిన అనంతరం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలియచేసారు. రాష్ట్రంలో దాదాపు 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున, ఒక్కో పాఠశాల ఏర్పాటుకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్షిస్తూ, కేంద్ర గ్రాంటును వెంటనే పొందేందుకు గాను ఇప్పటికే పూర్తయి, ఇళ్లను పొందిన లబ్దిదారుల వివరాలను అ÷-లోడ్ చేయాలన్నారు. సమీక్షలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, సెర్ప్ సిఈఓ దివ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ గౌతమ్, లా సెక్రటరీ తిరుపతి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ క్రింది అంశాల వారీగా సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు.

## త్వరితగతిన సీతారామ ప్రాజెక్ట్ పనులు

కొత్తగూడెం,జూలై9(: సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. గుంపెన గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కాలువ వంతెన, కాలువ నిర్మాణ పనుల ను భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పనులను వేగవంతంగా చేప ట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ అర్జున్, డీఈఈ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ

# అమ్మవారి కళ్యాణోత్సవం

**హైదరాబాద్,జూలై9(అక్షరంన్యూస్):**

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 27 చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణానికి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు. బల్కంపేట ఎల్లమ్మ కల్యాణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి అలకబూనారు. ప్రొటోకాల్ పాటించట్లేదంటూ కలెక్టర్ అనుదీప్‌పై మంత్రి పొన్నం అసహనం వ్యక్తం చేశారు. ఆయనకు స్వాగతం పలికే సమయంలో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ప్రొటోకాల్ పాటించలేదని ఆయన కొద్దిసేపు అలిగి బయటే ఉన్నారు. అంతకుముందు బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు.అమ్మవారిరి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే ఎల్లమ్మ కల్యాణోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొన్నారు. ఎండోమెంట్స్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి, సిబ్బంది ఆలయం వద్ద స్వాగతం పలికారు.

# మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

**హైదరాబాద్,జూలై9(అక్షరంన్యూస్):**

ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. 'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ములుగు,జూలై9: గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియా హాస్పిటల్, ఐటీడీఏ, రామప్ప దేవాలయం ఆవరణలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థముగా సహాయం చేయటం లో ముందుంటున్న చొప్పదండి రామకృష్ణ సేవా సమితి

**-మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వప్రాణి సేవ**

**-భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో**

**-స్వామి వివేకానంద బోధనలు, రచనల ప్రేరణ**

**-మొదలగు లక్ష్యాలతో రామకృష్ణుని ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు**

**-ఏర్పడిన చొప్పదండి పట్టణం లోని రామకృష్ణ సేవా సమితి**

**-ఇప్పటికీ ఎందరికో నిరుపేదల దాహన సంస్కారం లకి,**

**-ఇతర ఆర్థిక అవసరాలకి సంస్థ సభ్యులు, సంస్థ ద్వారా ఇతర దాతల ద్వారా చొప్పదండి లో సహాయం చేస్తున్న రామకృష్ణ సేవా సమితి**

**చొప్పదండి/ కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో మంగళవారం రోజున బెజ్జంకి నాగరాజు(35) తండ్రి పేరు కీర్తిశేషులు మొండయ్య వృత్తి హమాలి ఇంటి ఖర్చులకే కష్టంగా ఉన్న ఇతనికి నోటి క్యాన్సర్ తో గత మూడు సంవత్సరాలుగా పోరాడుతూ మృతి చెందాడు.ఇతనికి వికలాంగురాలైన తల్లి రాములమ్మ,భార్య,ఇద్దరు చిన్నారి కూతుర్లు ఉన్నారు. వీరు అంత్యక్రియల ఆర్థిక సహాయానికి రామకృష్ణ సేవాసమితిని సంప్రదించారు . వారి కుటుంబ సభ్యులకు రామకృష్ణ సేవాసమితి దగ్గర నిలువ ఉన్న 2500 రూపాయలు తో పాటు, సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య 1000 రూపాయలు,సభ్యులు సంబోజి రాజేష్ హిందీ పండిత్ 1000 రూపాయలు, గుప్త దానం 500 రూపాయలు కలిపి మొత్తము 5000 రూపాయలను సేవాసమితి కార్యదర్శి సిరిపురం గంగారాం సేవా సమితి సభ్యులు పడకంటి కృష్ణ చేతుల మీదుగా బెజ్జంకి నాగరాజు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం నుమృతుడు నాగారాజు కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భం లో 9 వ వార్డు కౌన్సిలర్లు కొత్తూరి మహేష్ , బీఆర్ఎస్ నాయకుడు దండే కృష్ణ, వీఆర్వో దినకర్ లు పాల్గొన్నారు.నిస్వార్థముగా సహాయం చేయటం లో చొప్పదండి రామకృష్ణ సేవా సమితి ఎప్పుడూ ముందుంటుంది.మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వప్రాణి సేవ,భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో, స్వామి వివేకానంద బోధనలు, రచనల ప్రేరణ,మొదలగు లక్ష్యాలతో, ఆశయాలు తో,రామకృష్ణుని ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ఏర్పడిన చొప్పదండి పట్టణం లోని రామకృష్ణ సేవా సమితి, ఇప్పటికీ ఎందరికో నిరుపేదల దాహన సంస్కారం లకి,ఇతర ఆర్థిక అవసరాలకి సంస్థ సభ్యులు, సంస్థ చే ఇతర దాతల ద్వారా చొప్పదండి లో రామకృష్ణ సేవా సమితి సంస్థ వారు సహాయం చేస్తున్నారు.ఈవిధంగా రామకృష్ణ సేవా సమితి సంస్థ చొప్పదండి వారు చేస్తున్న సహాయం ను చొప్పదండి పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు.నిజంగా ఏ మనిషి కి అయినా నిజమైన ఆపదలో,అవసరానికి నిజమైన అర్హునికి సహాయం చేయటం ఎంతో గర్వం గా ఉందని ఈసందర్భంగా రామకృష్ణ సేవా సమితి వారు తెలిపారు.



# ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

### బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి జూలై 9 అక్షరం న్యూస్ ప్రతినిధి**

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మన బిడ్డల ఉద్యోగాల కోసం పోరాడుదాం విద్యార్థి నిరుద్యోగులకు మద్దతుగా ఉద్యమ నేత రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం వాటిని తక్షణమే అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగులకు మద్దతుగా విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని అన్నారు. జులై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ కుల, ప్రజా, విద్యార్థి సంఘాలకు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అన్ని బీసీ సంఘాలు సంఘటితమై నిరుద్యోగుల తరఫున జులై 15వ తేదీన సెక్రటేరియట్ ముట్టడిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు. నిరుద్యోగుల పోరాటానికి ఎంతటికైనా తెగిస్తామని అన్నారు.

**జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని..**

కేసీఆర్ ప్రభుత్వం ఒక్క జీవోతో 45 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టెట్ ఫలితాల తర్వాత వెంటనే డిఎస్సీకి నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించిన ఆయన..విద్యార్థులకు ప్రిపేర్ అయ్యే సమయం కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. మేధావుల కమిటీ, చర్చల పేరుతో నిరుద్యోగుల పోరాటంలోకి మధ్యవర్తులను పంపించి, ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని బీసీ జనసభ అధ్యక్షుడు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ సమావేశం అధ్యక్షులు రాజారాం



యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేంత వరకు బీసీ జనసభ, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని రాజారాం యాదవ్ ప్రకటించారు.

**నిరుద్యోగులను రెచ్చగొట్టిన కాంగ్రెస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టిన కోదండరాంరెడ్డి లాంటి కుహన మేధావులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. మన బిడ్డల ఉద్యోగాల కోసం ఈ నెల 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలని వివిధ కుల, బీసీ, ప్రజా, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గాలి వినోద్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ప్రముఖ అడ్వొకేట్, బీసీ సంఘం మహిళా నాయకురాలు శారదా గౌడ్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, బీసీ రిజర్వేషన్ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ ఎల్చాల దత్తాత్రేయ, ఓయూ జేఏసీ నాయకులు లింగం శాలివాహన, కే నరసింహ యాదవ్, రాజేష్ పద్మశాలి, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, వడ్డెర యాదయ్య, , పలువురు విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న జియం ఆఫీస్ ల ముందు ధర్నా, జయప్రదం చేయండి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అర్జి1, బ్రాంచి కార్యదర్శి,**




**జ్యోతి నగర్ జులై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్జీవన్ బ్రాంచ్ కమిటీ సమావేశం మంగళవారం ఎస్కే గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక, భారతదేశంలోని బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని సింగరేణి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అన్వేషించిన బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థ కేటాయించకుండా గుత్త పెట్టుదారులకు బడా వ్యాపారస్తులకు ఈ వేలం ద్వారా అమ్మాలని నిర్ణయించింది, బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణలోని సింగరేణి బొగ్గు బ్లాక్ ల రక్షణ కోసం జూన్ 21 నుండే నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయిఅని, నిరసన పోరాటంలో భాగంగా తెలంగాణ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జులై 5న జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ల ముందు ధర్నా విజయవంతమైంది, అలాగే జులై 10న సింగరేణి జియం ల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని నిర్ణయించారని, జూలై 10న సాయంత్రం నాలుగు గంటలకు రామగుండం1, ఏరియా జియం ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శులు, దాసరి సురేష్, జి సాయి కృష్ణ, ఈ సాగర్, ఏ శంకరన్న, తాళ్ల శ్రీనివాస్, వంగల శివరాం రెడ్డి, ఈ వెంకటేశ్వర్లు, నంది నారాయణ, జంగాపల్లి మల్లేష్, జనార్ధన్, శివారెడ్డి, సిహెచ్ లక్ష్మణ్, శివరామకృష్ణారెడ్డి, యు సందీప్, బాలకృష్ణ, చిరంజీవి, బ్రాంచి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రించాలి.

**గుర్తింపు లేని కార్పొరేట్ ప్రవేట్ కళాశాల లను.సీజీచెయ్యాలి.**
**ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.**
**ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకుల డిమాండ్.**

**నాగర్ కర్నూల్ జూలై 9 (అక్షరం న్యూస్)**

ప్రవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏదిగుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని గుర్తింపు లేని కళాశాలలు మరియు అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీ లపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం సిపిఐ జిల్లా ఆఫీసు లక్ష్మణాచారి భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఎలాంటి అనుమతులు లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సంతలో సరుకు లగా మార్చారని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్నా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు




దందా కీ అడ్డుకట్ట వేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు..జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు ప్రకాష్, భూషణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీకి పట్టుబడిన కంచనపల్లి పంచాయతీ కార్యదర్శి

**మాజీ సర్పంచ్ బిల్లుల కోసం రూ 20 వేల డిమాండ్**
**ఏసీబీని ఆశ్రయించిన తాజా మాజీ సర్పంచ్ భర్త**





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జులై 9 :**

మండలంలో ఓ అవినీతి పంచాయతీ కార్యదర్శి ఏసీబీవలకు చిక్కాడు. మండలంలోని కంచనపల్లి మాజీ సర్పంచ్ భర్త నుంచి లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శి శివాజీని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కంచనపల్లి మాజీ సర్పంచ్ గవ్వాని విజయ భర్త నాగేశ్వర్రావు గత 2023-24కు సంబంధించి పనులు చేసిన రూ 1,53 లక్షల బిల్లులు మార్చిలో ట్రెజరీ కు పంపగా ఫ్రీజింగ్ కారణంగా డ్రా కాలేదు. ఆ చెక్కు పని చేయక పోవడంతో తిరిగి ఆ బిల్లులు పొందేందుకు పంచాయతీ కార్యదర్శి పగిడె శివాజీని కలువగా.. రూ. 50 వేల లంచం కావాలని, లేకుంటే పని కాదని తేల్చి చెప్పాడు. అందుకు రూ. 20 వేలు ఇస్తాని ఒప్పుకొని నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శి కి డబ్బులు ఇస్తానని ఫోన్ లో సంప్రదించగా, తాను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్నానని ఇక్కడికి రాగలరని కోరారు, దీంతో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లిన నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి శివాజీకి డబ్బులు అందిస్తుండగా అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు, పంచనామా నిర్వహించి పంచాయతీ కార్యదర్శి అరెస్టు చేశారు, ఈ మేరకు అతని ఎన్ని కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు,ఎవరైనా ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్1064 సంప్రదించాలని డీఎస్పీ సాంబయ్య తెలిపారు కార్యక్రమంలో ఏసీబి ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ రెడ్డి, ఎల్, రాజు ఎస్ రాజు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## సుడా చైర్మన్‌ని కలిసిన చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని కలిసి**
**శుభాకాంక్షలు తెలిపిన చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు**
**గుర్రం భూమారెడ్డి, ముద్దసాని రంగన్న**



**చొప్పదండి /కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ నగర అభివృద్ధి సంస్థ అయిన శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అతారిటీ (సుడా) చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని మంగళవారం రోజున చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు చొప్పదండి మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, రుక్మాపూర్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, నాయకులు గుర్రం హనుమంత రెడ్డి తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.

## రక్త దానం చేసిన ఆర్మీ రిటైర్డ్ పారా కమండో శనిగరం వెంకటేశ్



**చొప్పదండి /కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్ )**

కరీం నగర్ లో ఒక పేషంట్ కి అత్యవసర సమయంలో సర్జరీ నిమిత్తం రక్తం అవసరము కాగా చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ కమండర్ శనిగరం వెంకటేష్ తన ఎ- పాజిటివ్ రక్తాన్ని డొనేట్ చేసి విలువైన ప్రానాలని కాపాడారు.దేశ సేవ లో రిటైర్డ్ అయిన సమాజ సేవలో ముందుకు వచ్చి,ఒక్క ఫోన్ కాల్ తో విషయం తెలుప గానే స్పందించి ,రక్త దానం చేయడం చాలా స్ఫూర్తి దాయకం అని బ్లడ్ డొనేషన్ మోటివేటర్, సోషల్ ఆక్టివిస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల పెల్లి నరేష్ , లయన్స్ సబ్యులు,ప్రజలు రక్త దాత వెంకటేష్ ని అభినందించారు.ఇలాగే ప్రతి ఒక్క యువకుడు మూడు నెలలకి స్వచ్ఛద్దంగా ముందుకి వచ్చి రక్త దానం చేసి విలువైన ప్రాణాలని కాపాడుతూ తమ వంతు సమాజ సేవ చేయాలని గొల్ల పెల్లి నరేష్ కోరారు.

## ఉపాధ్యాయుల కొరతతో విద్యా బోధనకు ఆటంకం

### ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి పిఆర్టియు మండల అధ్యక్షుడు తౌటం సంతోష్




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 09(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఉపాధ్యాయుల సర్దుబాటు త్వరగా పూర్తిచేయాలని ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి ఆర్ టి యు) మండల అధ్యక్షుడు తౌటం సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఉపాధ్యాయ పదోన్నతుల బదిలీలతో మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని చెప్పారు. విద్యార్థుల సంఖ్యను పరిగణలోనికి తీసుకొని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కేటాయించి విద్యా ప్రమాణాలను మెరుగుపరచుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని మల్లారం, రసూల్ పల్లి, కొత్తపల్లి, ధర్మారం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా బోధనకు ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. చాలా పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు బోధించాల్సి వస్తుందని అన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయులు కొనసాగుతున్నారని, మండల విద్యాధికారి చొరవ తీసుకొని, ఉపాధ్యాయుల అవసరం ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేసి, పాఠశాలల్లో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ అఫ్ జనగాం సూర్య నూతన కార్యవర్గం ఎన్నిక

**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జులై 9:**

రీజియన్ చైర్ పర్సన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ జనగాం సూర్య 8వ సంవత్సరం నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా లయన్ నల్ల యాదగిరి, సెక్రటరీగా లయన్ యెల్ల సతీష్, ట్రేజరర్ గా బెజ్జం రమేష్ లని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన కార్యవర్గం పలు కార్యక్రమాలు చేయడం జరిగింది. డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్స్ ని సన్మానిచ్చడం జరిగింది. అలాగే డయాబెటిక్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది. అలాగే సన్ మారియా స్కూల్ విద్యార్థికి %=ం%.10వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదులు గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి, ఇన్స్టలేషన్ ఆఫీసర్ లయన్ ఎన్.సుధాకర్ రెడ్డి, గెస్ట్ అఫ్ హానర్స్ లయన్ డాక్టర్ లవ కుమార్ రెడ్డి, లయన్ కన్నా పరుశరాములు, లయన్ కే.అంజయ్య, రీజియన్ చైర్ పర్సన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, రీజియన్ సెక్రటరీ లయన్ పప్పు వెంకట్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ రవి నాయక్, బానోత్ లైయన్స్ క్లబ్ సూర్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సీత్లా భవానీ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే విజయ్ రమణ

**ఓదెల/ పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లంబాడితండ గ్రామంలో సీత్లా భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు పాల్గొని గిరిజన లంబాడిలా ఆరాధ్య దైవమైన శీతల భవాని అమ్మవారి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా లంబాడి మహిళలు, యువతులు లంబాడి సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో లంబాడి తండా వాసులతో కలిసి మొక్కలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పతి సంవత్సరం ఆషాఢ మాసంలో సీత్లా భవానీ వేడుకలు నిర్వహించడం లంబాడీల తెగల ఆనవాయితీ అని తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీతాల భవాని పండుగ జరుపుకుంటారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని పూజిస్తారు. సీత్లా భవాని పండగలో భాగంగ కోళ్లను, గొర్రెలు, మేకలను సీతాల భవానికి సమర్పిస్తారు. ఆ తర్వాత నవధాన్యాలను పశువుల మీద చల్లి దాటిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని, పశు సంపద పెరగాలని, అందరూ చల్లగా ఉండాలని సీతల భవానీకి మొక్కులు చెల్లిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లంబాడి తండా గ్రామస్తులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణానగర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



జ్యోతి నగర్ జులై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి కృష్ణ నగర్ లో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి దుర్గం నరసయ్య నాలుగో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగ భరత్ గౌడ్ ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ రోడ్లు వెడల్పు చేయాలని అంతర్గత రోడ్లు వేయాలని కోరారు. కొన్ని రోడ్లకు డ్రైనేజీలు లేవని కొన్ని ఇళ్లకు సరైన దారులు లేవని వారు తెలిపారు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని వారు కోరారు.

# హరితవనాలుగా సింగరేణి నల్ల నేలను మారుద్దాం

**ఆర్జి-3 జి యం సుధాకర్ రావు**




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 09 అక్షరం న్యూస్:

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, సింగరేణి నల్ల నేలను హరిత వనాలు గా మార్చుకుందామని ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని ఓ.బి డంపు పై మంగళవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారు 600 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, లక్షలాది మొక్కలను నాటించడం వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఎస్ వో టూ జీ ఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్ , ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, డి జీ ఎం ఐ ఈ డి కే.చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ కే.మారుతి, మేనేజర్ కె వి రామారావు, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.నాగరాజు లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా...

- **పర్మిషన్ లేకుండానే జాన్కంపేట చెర్వులో తవ్వకాలు**
- **చోద్యం చూస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు**
- **లక్షలు జేబులు నిమ్పుకుంటున్న మట్టి దొంగలు**



మెదక్ బ్యూరో/ నర్సాపూర్/జూలై 9 (అక్షరం న్యూస్):

ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ అధికారుల అండదండలతో చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు యజఎచ్చగా సాగుతున్నాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం జాన్కంపేట చెరువులో అక్రమం వట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. గత నాలుగు రోజులుగా వందలాది ట్రిప్పలతో నల్ల మట్టిని హైదరాబాద్కు తరలిస్తున్నారు. మట్టి మాఫియాలు లక్షలు జేబులు నింపుకొని, వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా తిప్పర్లను హైవే 765డి పై అతివేగంగా నడిపిస్తూ రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. పట్టించుకోని నర్సాపూర్ ఇరిగేషన్, తహసీల్దార్ అధికారులు,మామూళ్ల మత్తులో పోలీసులు మట్టి మాఫియాలు ఇచ్చే మామూళ్లకు అమ్ముడుపోయారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం జాన్కంపల్లి చెరువులో నుంచి అక్రమార్కులు అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న,స్థానిక ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించి కళ్ళ మూసుకున్నారు. మామూళ్ల మత్తులో పోలీస్ అధికారులు ఉండడంతో టిప్పర్లు అతి వేగంగా రోడ్డుపై నడపడం వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత నాలుగు రోజులుగా జాన్కంపల్లి చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. మట్టి మాఫియాలు చెలరేగుతూ రాత్రి పగలు తేడా లేకుండా వందలాది టిప్పర్లపై మట్టిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు.

# సింగరేణిలో మారుపేర్ల పెండింగ్ సమస్యను పరిష్కరించండి

**వాసిరెడ్డి సీతారామయ్యకు వినతి పత్రం అందజేత**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 09 అక్షరం న్యూస్:

సింగరేణిలో విజిలెన్స్ పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని ఎఐటియుసి సెక్రెటరీ జనరల్ వాసిరెడ్డి సీతారామయ్యకు సింగరేణి మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆర్జి- 3 జిఎం కార్యాలయం ముందు బొగ్గ కమలను ప్రైవేటు కరణకు నిరసన తెలుపుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులకు సంఘీభావం తెలుపడానికి విచ్చేసిన సీతారామయ్యను కలిసి వాళ్ళ గోడు వెళ్లబుచ్చుకున్నారు. సింగరేణి సంస్థలో 30 సంవత్సరములు సర్వీసు పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పోరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడేట్ అయి, డిపెండెంట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు. మారు పేర్లపై ఉద్యోగం చేసినారని, రెండు పేర్లు ఉన్నాయనే కారణంతో దరఖాస్తు చేసుకున్న మాకు డిపెడేంట్ ఉద్యోగమును ఇవ్వకుండా గత 15 సంవత్సరాల నుండి మమ్ములని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.మాకు సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక, ఎలాంటి ఉపాధి మార్గం లేక మేము ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కుటుంబ పోషణ భారంగా వెళ్లదీస్తున్నాము.గతంలో మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తాం అని సింగరేణి యాజమాన్యం మరియు కార్మిక జాతీయ సంఘాలు కలిసి లేబర్ కమిషన్ వారి సమక్షములో ఒప్పందం చేసుకోవడం జరిగింది.కావున తమరు మాయందు దయతలచి, మా విన్నపాన్ని మన్నించి మాయొక్క కుటుంబ ఆర్థిక ఇబ్బదులను పెద్దమనసుతో అర్థం చేసుకొని మాకు సత్వరమే ఉద్యోగ నియామకం కల్పించి మమ్ములని మా కుటుంబాలను ఆదుకోగలరని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# సబ్బితం జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

- **పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**
- **గౌరీ గుండాల వాటర్ ఫాల్ సందర్శించిన ఎమ్మెల్యే**



పెద్దపల్లి రూరల్ జులై 9 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం సబ్బితం గట్టు సింగారం గౌరీ గుండాల జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సబ్బితం గౌరీ గుండాల జలపాతాన్ని పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం సందర్శించారు. జలపాతాన్ని ప్రజలు సందర్శించేందుకు వెళ్ళడానికి రోడ్డు సదుపాయం, వాటర్ ఫాల్స్ వద్ద ఇతర సదుపాయాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్థానని హామీ ఇచ్చారు. జలపాత పరిసర ప్రాంతాల వద్ద చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. జలపాత ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమి, పర్యాటక కేంద్రం వరకు రహదారి విస్తరణకు అయ్యే ఖర్చుపై వెంటనే నివేదికలు సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జలపాతం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జలపాత పరిసర ప్రాంతంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రాంమూర్తి, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, సందనవేన రాజేందర్, మస్రత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గంట రమేష్, ప్రదీప్, చంద శంకర్, చుంచు సదయ్య, పెద్దులు, గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, కొయ్యడ సతీష్, కొయ్యడ సారయ్య గౌడ్, శ్రీకాంత్, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త శుద్ధీకరణతో బహుళ ప్రయోజనాలు

- **ఎమ్మెల్యే విజయ రమణారావు.**
- **డంపింగ్ యార్డుతో ఇబ్బందులు లేకుండా చర్యలు**



పెద్దపల్లి రూరల్ జులై 9 అక్షరం న్యూస్

చెత్త శుద్దీకరణతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట శివారులోని పెద్దపల్లి మున్సిపల్ డంప్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన బయో మైనింగ్ మిషన్ (చెత్త శుద్ధికరణ యంత్రాన్ని ) మంగళవారం ఎమ్మెల్యే కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణాల్లో వెలువడ్డ చెత్త డంపింగ్ యార్డులో ఏళ్ల తరబడి నిల్వ ఉండి సమస్యలు ఏర్పడుతున్నాయని, శుద్ధి చేస్తే దాని నుండి రైతులకు ఉపయోగపడే ఎరువులు అందించవచాన్నారు. మిగిలిన ము పదార్థాలు ఇతర అవసరాలకు ఉపయోగించవచ్చని అన్నారు. యార్డులో చెత్త నిల్వలు తగ్గించేందుకు బయో మైనింగ్ మిషన్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, ఎరుకల కల్పన రమేష్, సాబీర్ ఖాన్, మేనేజర్ శివప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంమోహన్ రెడ్డి, నాయకులు సందనవేన రాజేందర్, మస్రత్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, కొమ్ము కరుణాకర్, గజ్జెల కనుకయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**జ్వరాల నియంత్రణకు చర్యలు.**

పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో వ్యాపించిన జ్వరాలు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ రమణారావు భరోసా ఇచ్చారు. గ్రామ శివారులో పెద్దపల్లి మున్సిపల్ డంపింగ్ యార్డు వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడ్డారని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చాడు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి బుధవారం గ్రామంలో పర్యటిస్తానని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# డీఎస్సీ నీ 3 నెలలు వాయిదా వేసి మెగా డీఎస్సీ ప్రకటించాలి....!

- **నిరుద్యోగుల పై కక్ష్య సాధింపు చర్యలు వద్దు.**
- **వాయిదా వేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమలకు సిద్దమవుతం.**
- **భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్.**

రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 09 (అక్షరం న్యూస్):

డీఎస్సీ లో పోస్టులు పెంచి మెగా డీఎస్సీ ప్రకటించాలినీ మరో మూడు నెలలు వాయిదా వేయాలినీ గతా కొంత కాలంగా డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నవిస్తున పట్టించుకోకుండా డీఎస్సీ పరీక్ష తేదీలను యధావిధిగా జరుతాయని ప్రకటించడం,ఇది పూర్తిగా నిరుద్యోగల పై కక్ష సాధింపు చర్యగానే భావించాల్సి ఉంటుందని భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు.... తెలంగాణ ఏర్పాటు ఉద్యమము నీరు, నిధులు, నియామకాలు మీద జరిగిందని, రాష్ట్రం ఏర్పడితే ఉద్యాగాలు వస్తాయానీ ఎందరో నిరుద్యోగ యువకులు ప్రాణాలు అర్పించారనీ అలా 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడింది అని , గతా ప్రభుత్వంలో ఈ నియామకాలు పక్రియా సరిగా జరగలేదని నిరుద్యోగ యువత అంత గతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని



చేయడం వల్లనే, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం లోకి వచ్చి సిఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు అని.ఇప్పుడు గతంలో జరిగిన విధంగానే ఈ ప్రభుత్వం వ్యవహరించడం సరియైన నిర్ణయం కాదని అన్నారు.. గతా కొన్ని రోజుల క్రితమే టెట్ నిర్వహించి అందులో క్యాలిపై అయిన వారకి ప్రిపేర్ అవ్వడానికి కానీ సమయం ఇవ్వకుండా ఇంత తొందరగా పరీక్ష నిర్వహించడం వలన కొంతగా టెట్ క్వాలిపై అయిన వారికి త్రివ అన్యాయం జరుగుతుందని ఎన్ని రోజుల నుండి వేచి చిస్తూన వీరికి కూడా ప్రిపేరేషని మరో రెండు నెలలు అవకాశం ఇచ్చి డీఎస్సీ అభ్యర్థుల అందరికీ న్యాయం చేయాలని కోరారు,ప్రభుత్వ డీఎస్సీ నీ యదవిధిగా నిర్వహిస్తాం అంటే మాత్రం రేపటి రోజు నుండి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు నవీన్,విశాల్, శేఖర్,రాజు,ప్రదీప్, దినేష్,ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు..

## పలు బాధిత కుటుంబాలని పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 09 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటెనరి కాలనీ లోని 10టీవీ రిపోర్టర్ శ్రావణ్ కుమార్ అమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బానోత్ పరంగి భర్త రాజు ఇటీవల రోడ్ యాక్సిడెంట్ లో మరణించగా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారు కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు. ఈ కార్యక్రమంలో వారి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సీనియర్ లాయర్ రమణ కుమార్ రెడ్డి, తులసి రామ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన నగర కార్యదర్శి అజయ్**



పెద్దపల్లి టౌన్ జూలై 09 అక్షరం న్యూస్

దేశ సర్వాంగన వికాసం కోసం విద్యార్థి యువకులను చైతన్య పరుస్తూ ధ్యానంగా సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కార దిశగా నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులలో జాతీయ భావాలను పెంచుతూ వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పున:నిర్మాణం అనే బృహత్తర లక్ష్యంతో 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏర్పడిందని నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకుని 77 వసంతంలోకి దిగ్విజయంగా అడుగుపెడు పెడుతుంది అన్నారు నగర కార్యదర్శి అజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందని నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించిందని అన్నారు పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు కేవలం 5 మందితో మొదలైన జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్” 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జ్ఞానం!శీలం!!ఏకత!!!...పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం. భారతమాతకే సమర్పణం జనంలోని జ్యోతులం జాతికొరకు వెలుగుదాం అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని పేర్కొన్నారు అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటాం అని పూర్వ ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జ్లు రాకేష్ విష్ణు దినేష్ నాయకులు అరవింద్ గణేష్ వంశీ పూర్వ కార్యకర్త రాజమహాంతకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 9 అక్షరం న్యూస్: బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి కాంగ్రెస్ నాయకులు మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన తుండ్ల రమేష్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం పంపించారు. ఆ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. పంపిన ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబానికి అందజేశారు.మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,పొట్టాల మొండయ్య, ఎనగంటి రవి, పొట్టాల నర్సయ్య, తాండ్ర సురేష్ ఉన్నారు.

# నిర్లక్ష్యపు వైద్య అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

- **ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో**
- **జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు**



పెద్దపల్లి టౌన్ జూలై 09 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలు మరియు మంగళవారం రోజున ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్ లో పడి కరీంనగర్ లో చికిత్స పొందుతున్న బాధిత బాబుకు వారి కుటుంబానికి తగు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు సెప్టిక్ ట్యాంక్ సంపు లో పడి బాలుడు తీవ్ర గాయాలతో కరీంనగర్ ప్రవేటు ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్నాడని కావున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు విధులు నిర్వహిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం వలన నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఒక నిండు ప్రాణం చికిత్స పొందవలసిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు ఆసుపత్రిలో అధికారులు నిత్యం నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న తీరు గతంలో కూడ చాలా సంఘటనలు జరిగాయని గత నెల జూన్ లో డెలవరీ సమయంలో బాబుకు చేయి విరగడం జరిగిందని అలాగే సర్జరీ చేసినప్పుడు దూది మరిచిపోవడం జరిగిందని వారంరోజుల తరువాత ప్రవేటు ఆసుపత్రిలో స్కాన్ చేయగా దూది వున్నందున మరల సర్జరీ చేశారని ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం వలన అనేక సంఘటనలు జరుగుతున్నాయని అలాగే ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది డాక్టర్లు వారి స్వార్థ స్వలాభం కోసం వారు సొంతంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులకు పేషంట్లను పంపించడం జరుగుతుందని అన్నారు కావున జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు జరిగిన సంఘటనలపై విచారణ చేసి సంబంధింత ఆసుపత్రి సూపరింటెండెంట్ జిల్లా వైద్యాధికారులపై చర్యలు తీసుకొవాలని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేయడం జరిగింది అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య అధికారులపై సమస్యలకు కారణమవుతున్న సూపర్డెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు పొల్సాని సంపత్ రావు మేకల శ్రీనివాస్ ఒళ్లే తిరుపతి ఎర్రోళ్ల శ్రీకాంత్ వేల్పుల రమేష్ పడాల శ్రీనివాస్ గుడ్ల సతీష్ పెంజర్ల రాకేష్ కుక్క వంశీ గాదరి సతీష్ పిట్టా వినయ్ కందుల సదయ్య కందుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బద్దిపోచమ్మకు బోనాలు సమర్పించిన నాయి బ్రాహ్మణ సంఘం....!



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 09 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ బోనాల కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోతుగంటి వెంకన్న బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బోనాల సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బద్ది పోచమ్మ అమ్మవారు చూడాలని వారు ఆకాంక్షించారు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు నాయి బ్రాహ్మణ కులస్తులు వృత్తిపై జీవించేవారు ఎక్కువగా ఉంటారు కాబట్టి వారికి వృత్తిలో ఇంకా వారికి బలం చేకూర్చేటట్టు చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ఉన్నారు.

## కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి.....!

**కేంద్రమంత్రి బండి సంజయ్ కి న్యాయవాదుల వినతి.**



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 09 (అక్షరం న్యూస్):

వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మంగళవారం పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఓటర్ కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం న్యాయవాదులతో కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ వేములవాడ రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ లో భాగమైన కోనరావుపేట మండలం ప్రస్తుతం సిరిసిల్ల కోర్టు పరిధిలో ఉన్నందున దానిని వేములవాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్కువగా కేసులు ఉన్నందున అదనపు కోర్టు ఏర్పాటుకు, అలాగే ప్రస్తుతమున్న కోర్టు భవనంపైన మొదటి అంతస్తు నిర్మాణములకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని,అసోసియేషన్ హాల్ ను సబ్-కోర్టుకు ఇచ్చినందున, కోర్టులో న్యాయవాదుల సంఖ్య పెరిగినందున, కోర్టులోని తూర్పువైపున ఉన్న ఖాళీ స్థలములో గదులను నిర్మించడానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, న్యాయవాదులు తిరుమల్ గౌడ్, పొత్తూరి అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, కటకం జనార్ధన్, రేగుల రాజ్ కుమార్, తోట శేఖర్, గుజ్జే మనోహర్, కనపర్తి రాజశేఖర్ గుడిసె క్రాంతి ఉన్నారు.

## కొండ విజయ్ కి లయన్స్ క్లబ్ ప్రశంస్రా పత్రం



శేరిలింగంపల్లి జూలై 9 అక్షరం న్యూస్ ప్రతినిధి చందానగర్ కు చెందిన లయన్ కొండ విజయ్ కి అంతర్జాతీయ లయన్స్ అధ్యక్షుడి నుండి ప్రశంస్రా పత్రం అందుకున్నారు. లయన్స్ క్లబ్ లో తన దైన సేవలను అందచేస్తున్న సదర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబూరావు చేతుల మీదుగా కొండ విజయ్ ప్రశంస్రా పత్రం పొందారు. సోమవారం రాత్రీ నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంస్రా పత్రం పొందారు. లయన్స్ క్లబ్ ఇంటెర్నేషనల్ నుండి కొండ విజయ్ ప్రశంస్రా పత్రం పొందడం పట్ల పలువురు లయన్స్ సభ్యులు , లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ సభ్యులు అభిందనలు తెలిపారు.

## 75వ ‘వన మహెూత్సవం లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి జూలై 9 అక్షరం న్యూస్ ప్రతినిధి 75వ ‘వన మహెూత్సవం‘ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టు కాలనీ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘వన మహెూత్సవం’ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డీ లో గల జర్నలిస్ట్ కాలనీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆఫీసు ఆవరణలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, యూబీడి డిప్యూటీ డైరెక్టర్ అనిల్, మేనేజర్ విక్రమ్ చంద్ర కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్ని అన్నారు. నాటిన మొక్కలను వృక్షంలా నీరు పోసి పెంచాలన్నారు. మొక్కలు నాటి సంరక్షించడం మన బాధ్యత అన్నారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, యూబీడి డిప్యూటీ అనిల్, మేనేజర్ విక్రమ్ చంద్ర,జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ట్రెజరర్ కైలాష్, జాయింట్ సెక్రెటరీ హనుమంత్ రావు, సైద రెడ్డి, సురేందర్, నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రమణ,వెంకట కృష్ణ రెడ్డి, అవధాని, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి , సీనియర్ నాయకులు, జంగయ్య యాదవ్, సత్యనారాయణ, శేఖర్, ప్రసాద్, సునీల్, రాజు, యాదయ్య, శ్రీను, నర్సింగ్ రావు, నగేష్, కాలనీ వాసులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పి. సుధాకర్ న్యాయవాది, ప్రభుత్వం చేత ఇన్చార్జ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకం

**నియామక ఉత్తర్వులు అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**



మెదక్ బ్యూరో, నర్సాపూర్, జూలై 9 (అక్షర న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్న పి. సుధాకర్ న్యాయవాది కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇంచార్జ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏ. జి. పి.) గా విధులు నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తేదీ:08.07.2024 సోమవారం రోజున ఉత్తర్వులు స్వీకరించి, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు స్వీకరించి విధులు కొనసాగిస్తున్నానని, నన్ను ఏ. జి. పి. గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ధన్యవాదాలు పి. సుధాకర్‌లి ( ఇంచార్జ్ ఏ.జి. పి. నర్సాపూర్ కోర్ట్).

# లక్షల్లో అప్పులు చేసిన భర్త.. మనస్థాపంతో భార్య ఆత్మహత్య

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 09(అక్షరం న్యూస్):



భర్త తన అవసరాలకు రూ.15 లక్షలు అప్పు చేయడంతో, వడ్డీలు కట్టలేక మనస్థాపానికి గురైన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వంగర గ్రామానికి చెందిన ఏలూరి శ్రీనివాస్ రెడ్డి, సునీత దంపతులు కూలి పని చేస్తూ జీవించేవారు. శ్రీనివాస్ రెడ్డి తన అవసరాలకు గ్రామంలో రూ.15 లక్షలు అప్పులు చేశాడు. భర్త చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సునీత తరచూ బాధపడుతూ ఉండేది. కాగా శ్రీనివాస్ రెడ్డి తను చేసిన అప్పులను తీర్చేందుకు గ్రామంలోని సొంత ఇంటిని రూ.7 లక్షలకు అమ్మేశాడు. సొంత ఇంటిని అమ్ముకున్నా, అప్పులు తీరకపోవడంతో ఏలూరి శ్రీనివాస్ రెడ్డి భార్య సునీత(40) తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం రాత్రి విషపు గుళికలను నీటిలో కలుపుకొని ఆత్మహత్య పాల్పడింది. భర్త శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బదిలీ లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి జూలై 9 అక్షరం న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లోని ప్రధానోపాధ్యాయులు పల్లె అనంతరెడ్డి, ఎస్జిటి యాదగిరి బదిలీ వీడ్కోలు సభ కు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హెచ్ఎం, ఎస్జిటి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో ఉత్తేజపరిచారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ సుమారుగా 14 సంవత్సరాలు హెచ్ఎం అనంతరెడ్డి, 11 సంవత్సరాలు యాదగిరి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. 2014 వ సంవత్సరంలో 140 మంది విద్యార్థులు ఉండేవారని ఇప్పుడు దాదాపుగా 1100 మంది విద్యార్థులు ఉన్నారని అందుకు హెచ్ఎం అనంతరెడ్డి పట్టు, తపన, విద్య పట్ల అయన కు ఉన్న అపారమైన ఆసక్తి అని పేర్కొన్నారు. వారి సర్వీస్ లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారిని ఉన్నతమైన స్థాయికి ఎదిగేలా కృషి చేశారన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీస్ ఉన్న స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించి విద్యార్థుల భవిష్యత్తు కొరకు మరియు పాఠశాల అభివృద్ధికి పాటు పడ్డారని అన్నారు.

**పాఠశాల కొరకు అహర్నిశలు కృషి.**

హెచ్ఎం అనంతరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కొరకు అహర్నిశలు కృషి చేసినటువంటి ముఖ్య పాత్ర శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధిని చూసి పేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాటి స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ %డ% రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో ఇంగ్లీష్ మీడియంతో కూడిన ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల సురభి కాలనీలో నిర్మించారని అన్నారు. ఆ పాఠశాలలో సుమారుగా 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. బహుశా రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిగా సొంత ఖర్చులతో ప్రభుత్వ స్కూల్ నిర్మించి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాట వేసిన వ్యక్తి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య , ఉమాదేవి, మాజీ ఫ్లోర్ లీడర్ రామస్వామి, రవి యాదవ్, రాము, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 15 సంవత్సరాలు ఎనలేని సేవలు చేసిన అనంతరెడ్డి

**శేరిలింగంపల్లి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**




శేరిలింగంపల్లి జూలై 9 అక్షరం న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి గత కొన్ని సంవత్సరలుగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తిర్ణులుగా తీర్చిదిద్ది , పాఠశాల అభివృద్ధి కొరకు ఎనలేని సేవలందించి బదిలీ అయి వేరే పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి ని సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. మసీదు బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి బదిలీ అయి వేరే ప్రాఠశాలకు వెళ్తున్న సందర్భంగా స్కూల్ సిబ్బంది నిర్వహించిన ఫేర్వెల్ ఫంక్షన్ లో పాల్గొని శాలువాతో సత్కరించి సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణులుగా తీర్చిదిద్ది, మంచి నడవడికను నేర్పించి, పాఠశాల అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు, అలాగే ఎంతో మంది ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడని ,కొత్తగా నియమితులైన ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి లాగా పనిచేయాలని సూచించారు.

# ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా...!

**పాలకుర్తి మాజీ జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి..**




జ్యోతి నగర్ జులై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జెడ్పీటీసిగా పదవీ భాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తైన సంధర్భంగా మంగళవారం పాలకుర్తి మండల ప్రజాపరిషత్ అధికారులు జెడ్పీటీసి కందుల సంధ్యారాణి ని సన్మానించారు.పాలకుర్తి రైతువేదికలో ఎర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ..ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.గ్రామాల అభివృద్ధికి అధికారులు అందించిన సహకారం మరువలేనిది అని,గత ఐదు సంవత్సరాలుగా పాలకుర్తి జడ్పిటిసిగా మండలానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో పదవులు వున్నా లేకున్నా ప్రజలకి వారి సేవలను అందించడం జరుగుతుందనీ అన్నారు.పాలకుర్తి మండల ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో ఉన్నాననీ అన్నారు.నేటితో వారి బాధ్యత ముగియలేదు అని ప్రజలందరి ప్రతి సమస్యలో నేను ముందుంటాను అని తెలియజేసారు.మండల ప్రజల సహకారం తోనే ఈ మండలానికి సేవ చేసే భాగ్యం కలిగిందనీ ఈ సందర్భంగా పాలకుర్తి మండల ప్రజలందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృజ్ఞతలు తెలిపారు...

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిశికల,ఎంపిఓ షబ్బీర్ ఆలి ఎ.ఈ శ్రీనివాస్ , ఏటీఎం సదానందం, ఏ పీ ఓ కొమురయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విజయ,సువర్ణ మరియు కార్యదర్శులు మండల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను ఖండిద్దాం..

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 09(అక్షరం న్యూస్):

తమిళనాడు బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్. ఆర్మ్ స్ట్రాంగ్ హత్యపై మంగళవారం ఆయన స్పందించి మీడియాతో మాట్లాడారు. బహుజన నాయకుని హత్యను దేశవ్యాప్తంగా బహుజన సామాజిక వర్గం ఖండిస్తుందని అన్నారు. ఆర్మ్ స్ట్రాంగ్ ను గుర్తు తెలియని దుండగులు హత్య చేయటం విచారకరమని, ఆయన వృత్తిరీత్యా అడ్వకేట్ గా పనిచేశారని పేర్కొన్నారు. తమిళనాడులో బలమైన దళిత నాయకుడిగా తన గళాన్ని వినిపించేవారని, బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడిన నాయకున్ని హత్య చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఆర్మ్ స్ట్రాంగ్ హత్య కేసును సిబిఐకి అప్పగించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసఫ్, మాడుగుల జయపాల్, వేముల జగదీష్, గిరిమల్ల చంద్రమౌళి, గంగారపు రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ధర్నా చేయాలనే పోస్టర్ ఆవిష్కరణ



జ్యోతి నగర్ జులై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మికుల హక్కుల సాధన, కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతన జీవోల సవరణ తదితర డిమాండ్ల సాధన కొరకు సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా జులై 10,న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నాలో కార్మికవర్గమంతా పాల్గొని, డిమాండ్స్ దేను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ చేశారు.అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి, గతంలో సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేసిందని, కార్మిక వర్గానికి అన్యాయం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని,గడువు ముగిసిన కనీస వేతన జీవోల సవరణ చేసి, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సమాన వేతనం రూ 26,000/-గా నిర్ణయించాలని, తదితరు డిమాండ్లతో, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 10, తెలంగాణ వ్యాప్తంగా జరిగే ధర్నాలు, ర్యాలీలో కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కరపత్రాల పంపిణీలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదాశి మల్లేష్, హుస్సేన్ రెడ్డి, రామ్ సత్యనారాయణ,సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూలై 9, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రేమ్ కుమార్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐతరాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆ రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని వివరించారు. యార్ల మల్లయ్యపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, కూడ పాల్గోన్నారు.

# జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తో సమావేశమైన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**ప్రభుత్వ భూములను మాజీ నక్సలైట్స్ కు అందజేయండి, ... రామగుండం ఎమ్మెల్యే**



జ్యోతి నగర్ జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం ప్రత్యేకంగా పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ భూములను మాజీ నక్సలైట్లకు అందజేయాలని కోరారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అందవలసిన పరిహార ప్యాకేజీ విషయంలో చాలా సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతుందని చాలా రోజుల నుండి నిర్వాసితులకు రావాల్సిన డబ్బులు అందకుండా వాళ్లు కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి అసహానానికి గురవుతున్నారని చెప్తారు. అదేవిధంగా ముంపు గ్రామాల ప్రజలకు నిర్వాసితులకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వీలైనంత తొందరగా నిర్వాసితులకు అందజేయాలని కోరారు. వాళ్లు భూములు త్యాగం చేయడం వల్లనే డ్యాములు ఏర్పడ్డాయని డ్యాంలోని నీటి సౌకర్యంతో వేల మంది రైతులు వ్యవసాయ భూములు సాగు చేసుకుంటున్నారని అన్నారు. అలాగే యావత్ ప్రజానీకానికి త్రాగునీరు అందుతుందని వాళ్లు చేసిన త్యాగానికి గుర్తింపుగా త్వరిత గతిన వాళ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా వీలైనంత తొందరగా అమౌంటును అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పాలకుర్తి మండల నాయకులు, అంతకుము మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు 7

# సుల్తానాబాద్ కోర్టు ఏజిపి గా ఆవుల లక్ష్మి రాజం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 09, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మిరాజంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆవుల లక్ష్మీరాజం కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల లక్ష్మీరాజం నియామకం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

## సీత్లా పండుగకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 9(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని జంగాలపల్లి లంబాడ గిరిజనుల నిర్వహించుకునే పండుగకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలి బంజారాలు జరుపుకునే పండుగల్లో ఇదే తొలిసారి పండుగ గిరిజన మంత్రి లు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు సీత్లా పండుగను ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించే విధంగా కృషి చేయాలి పెద్ద పుషాల కార్తెలో మొదటి లేదా రెండో మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ సీత్లా పండుగ ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు బానోత్ రవి నాయక్ బోడ శంకర్ నాయక్ సీతారాం నాయక్ మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాల కృష్ణ మలోత్ లాలు హరిలాల్ నాయక్ శివరాం నాయక్ సుమన్ నాయక్ శివ నాయక్ సేవాలాల్ నాయక్ బానోత్ అరుణ్ నాయక్ మలోత్ సంతోష్ నాయక్ పొట్ట రవి నాయక్ రవీందర్ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

- బీజేపీ గంగాదర మండల ఉపాధ్యక్షులు వోడ్నాల రాజుని పరామర్శించిన
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



చొప్పదండి/ కరీంనగర్, జులై 09 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల ఉపాధ్యక్షులు వోడ్నాల రాజు నాన్న కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మంగళవారం రోజున వారి కుటుంబ సభ్యులను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. వోడ్నాల రాజు కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. కేంద్ర మంత్రి వెంట బీజేపీ చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెరుక శ్రావణ్,గంగాదర మండల బీజేపీ అధ్యక్షులు కోల అశోక్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న బాబు

**ఒకటో తేదీనే రూ.65 లక్షల పెన్షన్లు ఇచ్చిన ఘనత**

**మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్య**

కడప,జూలై9(అక్షరం న్యూస్)

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాపక్షపాతితో పనిచేస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించు కునేలా వ్యవహరిస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం లాగా దాడులు చేసే సంస్కృతీ తమకు లేదని చెప్పారు. ఉమ్మడి కడప జిల్లాలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మంగళవారం కడపలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ఒకటో తేదీనే రూ. 65 లక్షల పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని ఉద్ఘాటించారు. వైసీపీ నిరుద్యోగుల పొట్ట కొట్టిందని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా డీఎస్సీ విడుదల చేసి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు. స్మగ్లర్లను యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను ప్రోత్సాహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌లను త్వరగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు జరిగే ఏ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పోలవరం పనులను పరిశీలించారని గుర్తుచేశారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పని చేస్తామని.. రైతు భరోసా కేంద్రాలు చివరి క్షణాల్లో నిర్మించారని అన్నారు. లోటు బ్జడెట్‌లో ప్రభుత్వం ఏర్పడినా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేశామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థిని బలితీసుకున్న బెట్టింగ్

హైదరాబాద్,జూలై9(అక్షరం న్యూస్)

బెట్టింగ్ వ్యసనం మరో విద్యార్థిని బలితీసుకున్నది. హైదరాబాద్ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బెట్టింగ్‌లో లక్ష రూపాయలు నష్టపోవడంతో మనస్తాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాలలో ఫీజు చెల్లించేందుకని ఈ ఉదయం తన తల్లి నుంచి లక్ష రూపాయలు తీసుకెళ్లిన విద్యార్థి.. ఆ మొత్తాన్ని బెట్టింగ్‌లో పోగొట్టుకున్నాడు. లక్ష రూపాయలు పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థి ఘట్‌కేసర్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి శ్రీనిధి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జయ్యారంలో ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్





జ్యోతి నగర్ జులై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలకుర్తి మండలం లోని జయ్యారం గ్రామంలో ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాన్ని(ఎస్సీ హాస్టల్) రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులను పలకరించి పలు విషయాలపై ఆరా తీయడం జరిగినది. వసతి గృహంలో అందే సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే నాకు తెలియజేయండి అని ఉదయం టిఫిన్ మధ్యాహ్నం లంచ్ సాయంత్రం డిన్నర్ పెడుతున్నారా లేదా అని అడుగుతూ వారానికి నాలుగు రోజులు ఎగ్గు అందిస్తున్నారా లేదా ప్రతి సండే పండ్లు అందిస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరా తీస్తూ హాస్టల్లో ఉండే విద్యార్థులకు అందే పలు సౌకర్యాలు తప్పకుండా అందజేయాలని సదరు వార్డెన్ గారికి ఆదేశాలు జారీ చేయడమైనది. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని హాస్టల్లో ఉండే విద్యార్థులు చదువుకోవాలని ఆలోచనతో తల్లితండ్రులకు దూరంగా ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నారని వారికి తగిన సౌకర్యాలు సమకూర్చే బాధ్యత మనదేనని ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ విద్యార్థులందరినీ ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు అంతర్గామ్, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా వివాహ ప్రాప్తి,కార్య సిద్ధికి మన్యుసుక్తా హనుమత్ హెూమాలు

- సర్ప దోష నివారణకు సుబ్రహ్మణ్యస్వామి హెూమాలు.
- 83 మందిచే సుబ్రహ్మణ్యస్వామి హెూమాలు,పాశుపత హెూమాలు.
- 15 మంది దంపతులచే పుత్ర కామేష్టి యాగాలు.
- శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ.



నాగర్ కర్నూల్ జూలై 9(అక్షరం న్యూస్)

శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ ,అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో భాగంగా మూడవ రోజు మంగళవారం ఉదయం గోపూజ, యాగశాల ప్రదక్షిణ మొదలు,అత్యంత వైభవంగా వేద హెూమాలు జరిగాయి.

శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ మాట్లాడుతూ మానవులు సంసార జీవితంలో కార్యసిద్ధి ఫలించుటకు,మనో బుద్ధిబలం, ధైర్యం సిద్ధించుటకు హనుమంతుని కృపాకటాక్షాలు పొందుటకు విశేషంగా భక్తులు మన్యు సూక్త హనుమత్ హెూమాలు నిర్వహించారని అన్నారు.జన్మరిత్యా,గోచార రీత్యానున్న సర్ప దోష నివారణ జరిగి త్వరితగతిన వివాహాలు జరుగుటకు 83 మందిచే స్త్రీలు వర పశుపత,పురుషులు కన్యా పశువత హెూమాలు శాస్త్రోకంగా విడివిడిగా నిర్వహించారు.వేద బ్రాహ్మణులచే వేదమంత్ర చరణల మధ్య సుబ్రహ్మణ్యస్వామి హెూమాలు సామూహికంగా నిర్వహించారు. రుత్వికులచే చండీహెూమాలు, రుద్రహెూమాలు,రామాయణం భాగవత,సుందరకాండ చతుర్వేద హెూమాలు, వేదమంత్రచరణల మధ్య నిర్వహించారు.ఋత్వికులు శ్రద్ధగా పారాయణం చేశారు. అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హెూమాలలో ప్రత్యేకంగా భక్తులచే కన్యా పాశుపతం వర పాశుపాతం సుబ్రహ్మణ్యేశ్వర, మన్యుసూక్త హెూమాలు సంతాన గోపాల హెూమాలు నిర్వహించడం జరిగింది. వివాహం కాని ఆడ మగవారికి శీఘ్రంగా వివాహాలు జరగాలి అనే సంకల్పంతో అదే విధంగా సంతానం లేని వారికి శీఘ్రంగా మంచి సంతానం కలగాలి అనే సంకల్పంతో పుత్ర కామేష్టి హెూమాలు జరిపారు.వైభవంగా ఈరోజు ఆంజనేయస్వామికి ప్రీతిగా లక్ష తమలపాకుల అర్చన, సింధూర అర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి యొక్క నామస్మరణతో జయ జయ ధ్వనులతో మండపం అంతా కిక్కిరిసింది. ప్రత్యేక హెూమాలు పూజలు పాల్గొన్న భక్తులందరికీ వేద బ్రాహ్మణులు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు పంపిణీ పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో 8వేల మంది వరకు అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులందరికీ స్వామివారి అనుగ్రహ భాషణంతో తీర్థప్రసాద వితరణ శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి యొక్క ఆశీర్వచనంతో దిగ్విజయంగా చేశారు. భక్తులచే సామూహిక భజనలు చేశారు మహిళా భక్తులచే కుంకుమార్చన నిర్వహించారు.యాగ మరియు హెూమ కార్యక్రమాలకు ధన రూపేనా, ద్రవ్య రూపేనా సేవ రూపేణా సహకరించిన దాతలకు,యాగాలు జరుగుటకు సేవలందిస్తున్న యువత,పురుష,మహిళా భక్తులకు స్వామీజీవారు ప్రత్యేకంగా ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు. నాలుగవ రోజు బుధవారం నాడు ఉదయం గణపతి సహిత అష్టగణపతి హెూమాలు, సాయంత్రం లక్ష గరికార్చన, శ్రీ బుద్ధి సిద్ధి సమేత వరసిద్ధి వినాయక కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్ కార్యాలయాలు టచ్ చేసి చూడండి

- 60 లక్షల మంది గులాబీ సైనికులు ఊరుకుంటారా
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

జిల్లాల్లో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయాలను టచ్ చేస్తే.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కూడా టచ్ చేయాల్సి వస్తుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చుతామంటే 60 లక్షల మంది గులాబీ సైనికులు చేతులు ముడుచుకోని కూర్చోరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ కార్యాలయాలు కూలగొడుతామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యాలయాలన్ని కూల్చండి అని చెప్పిండు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయాలన్ని కూల్చేస్తామని.. వరంగల్ పశ్చిమ

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ప్రకటించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వారి పార్టీకి కూడా భూ కేటాయింపులు జరిగాయి. ఆ జీవోనే అనుసరించి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిర్మించుకుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గుర్తుకు తెచ్చుకోవాలి. 60 లక్షల మంది సభ్యత్వం ఉన్న బీఆర్ఎస్ భవనాలు కూల్చుతామంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరు అని సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు.

# విద్యార్థులపై ఇంత దుర్మార్గమా ?

- **ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా**
- **ఉస్మానియాను రణరంగంగా మారుస్తున్నారు**
- **అరెస్టులపై మండిపడ్డ కెటిఆర్**



హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్ట్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై అక్రమ కేసులు, నిర్బంధం, అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి కేబినెట్‌లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ? అని కాంగ్రెస్ సర్కార్‌ను కడిగి పారేశారు. ఉస్మానియా విద్యార్థులన్నా.. అక్కడ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులన్నా సీఎంకు ఎందుకంతా కోపమో చెప్పాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అడ్డమీద కూలీల్లాంటి వారని? తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని బద్నాం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని వారి అవహేళన చేసిన మీరే?అదే విద్యార్థులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్న సంగతి మర్చిపోవద్దన్నారు. అధికారంలోకి రాగానే నేడు అదే ఉస్మానియా యూనివర్సిటీని రణరంగంగా మార్చి? డీఎస్సీ అభ్యర్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని? వందల మందిని అన్యాయంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఉస్మానియాలో ఉద్యమం నాటి పరిస్థితులను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొస్తుందంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా? ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడమే పాపమా? అని రేవంత్ సర్కార్ ను కేటీఆర్ నిలదీశారు. ఇప్పటికే మెగా డీఎస్సీ అని.. నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారు. ఇప్పుడు ప్రిపరేషన్‌కు కూడా టైమ్ ఇవ్వకుండా.. వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు కోరుతుంటే వారి డిమాండ్‌ను పరిశీలించటంలో ఎందుకింత మొండి వైఖరో చెప్పాలన్నారు. పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న దృష్టి.. పోరుబాట పట్టిన నిరుద్యోగులపై లేకపోవడంపై కాంగ్రెస్ సిగ్గుపడాలన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే నిరుద్యోగులతో కలిసి మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

## పాత్రలో జీవించడం గుమ్మడి ప్రత్యేకత

### చిన్న వయసులోనే పెద్ద పాత్రలు వేసిన ఘనాపాటి



గుంటూరు,జూలై9(అక్షరం న్యూస్)

చిన్న వయసులోనే బరువైన పాత్రలు పోషింషిన గనాపాటి దివంగత గుమ్మడి వెంకటేశ్వర రావు. మెథడ్ యాక్టింగ్కి మీనింగ్ తెలిసేలా చేశారు. పాజిటివ్, నెగిటివ్ క్యారెక్టర్ ఏదైనా అందులో జీవించాల్సిందే. లీడ్ రోల్ అయినా అతిథి పాత్రైనా.. ఆ సినిమాపై తనదైన ముద్ర వేయాల్సిందే. అదే గుమ్మడి వెంకటేశ్వర రావు ప్రత్యేకత. ఏ పాత్ర అయినా అలవోకగా చేసే గుమ్మడి నటన అందరికీ గుర్తుండిపోయింది. గుమ్మడి జయంతి సందర్భంగా ఆయనను ఓసారి గుర్తు చేసుకోవడం అవసరం. గుమ్మడి వెంకటేశ్వరరావు 1927 జూలై 9న గుంటూరు జిల్లా తెనాలి తాలూకా రావికంపాడు గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. గుమ్మడి వెంకటేశ్వరరావుకు బాల్యం నుంచీ ఏదో ఒక వైవిధ్యం ప్రదర్శించాలనే తపన ఉండేది.యన్టీఆర్ తమ ఎన్.ఏ.టి. సంస్థ నిర్మించిన చిత్రాలలో మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారు. అలా రామారావు సొంత చిత్రాలు ? 'పిచ్చి పుల్లయ్య, తోడుదొంగలు, జయసింహ' లో గుమ్మడి కీలక పాత్రలు పోషించారు. ఆ తరువాత గుమ్మడి మరి వెనుదిరిగి చూసుకోలేదు. 'తోడుదొంగలు'లో గుమ్మడి వయసు మీరిన పాత్ర ధరించడం చూసిన పి.పుల్లయ్య తన 'అర్ధాంగి' చిత్రంలో ఏయన్నార్, జగ్గయ్యకు తండ్రిగా నటించే పాత్రను ఇచ్చారు. తన కన్నా వయసులో పెద్దవారయిన నటులకు తండ్రిగా నటించడంతో అప్పటి నుంచీ గుమ్మడికి అధికంగా తండ్రి పాత్రలే పలకరించసాగాయి. ఒకే రకం పాత్రలు ధరించినా, వాటిలో తనదైన బాణీ ప్రదర్శించడానికి గుమ్మడి ప్రయత్నించేవారు.అనేక విలక్షణమైన పాత్రల్లో సలక్షణంగా నటించిన గుమ్మడికి 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రం ఎనలేని పేరు సంపాదించి పెట్టింది. ఈ చిత్రం ద్వారా ఆయనకు రాష్ట్రపతి బహుమతి కూడా లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. రాష్ట్రప్రభుత్వం 'రఘుపతి వెంకయ్య అవార్డు'తో గౌరవించింది. సాత్వికాభినయంలో తనకు తానే సాటి అనిపించుకున్న గుమ్మడి పేరు తలచుకోగానే ఆయన ధరించిన అనేక వైవిధ్యమైన పాత్రలు మన కళ్ళ ముందు కదలాడుతూ ఉంటాయి. అదీ గుమ్మడి అభినయంలోని ప్రత్యేకత! గుమ్మడి తన చివరి రోజుల్లో చిత్రసీమలో తన అనుభవాలను 'తీపి జ్ఞాపకాలు ? చేదు గుర్తులు' పేరుతో రాసుకున్నారు. 2010 జనవరి 26న గుమ్మడి తుదిశ్వాస విడిచారు. తెలుగు చిత్రసీమ చూసిన మహానటుల్లో గుమ్మడి పేరు శాశ్వతంగా నిలచిపోతుంది. నవతరం ప్రేక్షకులు సైతం గుమ్మడి మెథడ్ యాక్టింగ్ చూసి ముగ్ధులవు తున్నారు..

# వైసీపీ ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో కుంభకోణాలు

**వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం**

**దోచుకున్నట్లు ఆధారాలు ఉన్నాయన్న బుద్దా వెంకన్న**

అమరావతి,జూలై9( అక్షరం న్యూస్)

వైసీపీ ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో చాలా కుంభకోణాలు జరిగాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న సంచలన ఆరోపణలు చేశారు. వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి దోచుకున్నట్లు ఆధారాలు ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. ఈ కుంభకోణంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఏపీ డీజీపీని కోరానని అన్నారు. ఈ స్కాంకు సంబంధించిన వివరాలను డీజీపీకి అందజేసినట్లు వివరించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో బుద్దా వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మాజీ సీఎం జగన్ రెడ్డి రూ. 42వేల కోట్లు దోచుకున్నారని ఆరోపణలు చేశారు. మళ్లీ జగన్ సీఎం అయ్యాక ఇసుక, గనులు, మద్యం, భూముల మీద దోపిడీ చేశారని మండి పడ్డారు. టీడీఆర్ బాండ్ల విషయంలో కూడా జగన్ కుంభకోణానికి పాల్పడ్డారని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కొత్త మోసం వెలుగులోకి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ స్థలం గజం రూ.2వేలు ఉన్న ప్రాంతంలో ఎకరాల చొప్పున వైసీపీ నేతలు కొనుగోలు చేశారని ఆరోపించారు. అక్కడ భూముల ధరలు పెంచే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని అన్నారు. కుట్రతో గజం రూ. 2 వేలు ఉన్న చోట గజం రూ. 30వేలు పెంచారని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి అవసరం లేకపోయినా.. ఆ భూములను కోనుగోలు చేసేలా బాండ్లు తీసుకున్నారు. ఇది వేల కోట్ల రూపాయల కుంభకోణం.. ప్రధాన పాత్రధారి జగన్. మాజీ సీఎం తన పేషీ నుంచి కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి భూమి ధరలు పెంచేలా ఒత్తిడి తెచ్చారు. మున్సిపల్ శాఖ మంత్రిగా నారాయణ వచ్చాక ఈ బాగోతం బయట పడింది. జగన్ దోచుకున్న లక్షల కోట్లు కట్టించే వరకు మా పోరాటం చేస్తూనే ఉంటాం. నేడు నిజాయతీగల డీజీపీ ఉన్నందున.. ఈ కుంభకోణం వివరాలు మొత్తం వివరించాను. ఏ విధంగా దోపిడీ చేశారు.. ఎవరెవరి పాత్ర ఎలా ఉందనే అంశాలను కూడా చెప్పాను. ఏ1 ముద్దాయిగా జగన్ చూపించి, సీఐడీతో విచారణ చేయించాలని కోరాను. డీజీపీ కూడా ఇంత పెద్ద కుంభకోణం జరిగినట్లు తెలుసుకుని ఆశ్చర్యపోయారు. టీడీఆర్ బాండ్ల విషయంలో జరిగిన అవకతవకలను పరిశీలించి సీఐడీకి కేసు అప్పగిస్తామని డీజీపీ చెప్పారు. జగన్ మోసాలు, అక్రమాలు బయట పెట్టేవరకు నా పోరాటం కొనసాగుతుంది' అని బుద్దా వెంకన్న తెలిపారు. జగన్‌ను ముందు సీఐడీ అధికారులు తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే.. అసలు విషయాలు బయటకు వస్తాయి. ఈ కేసు నిగ్గు తేల్చే వరకు కూడా నా పోరాటం చేస్తూనే ఉంటాను. అసలు స్థలం రేటు గతంలో ఎంత.. వైసీపీ నేతలు కొన్నాక ఎంత పెంచారు.. ఆ తర్వాత ఎలా చేతులు మారాయి. ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది. పాత్రధారులు, సూత్రధారులు ఎవరో విచారణలో మొత్తం బయటకు వస్తాయి. ఈ కుంభకోణం అల్లాఉద్దీన్ అద్భుత దీపంలా జగన్ చేశాడు. పేదల నుంచి తక్కువ ధరకు కొని.. 10 రెట్లకు ప్రభుత్వానికే అమ్ముకోవడం అంటే మాజీ సీఎం జగన్ పాత్ర లేకుండా జరిగే అవకాశమే లేదు. తిరుపతి, వైజాగ్, తాడేపల్లిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇది జరిగింది.. నేను ఆప్రాంతాలకు కూడా వెళ్తా. వేల కోట్ల కుంభకోణం కాబట్టే... న్యాయం జరిగే వరకు నేను ఈ పోరాటం చేస్తా. అవసరం లేకపోయినా.. ఎందుకు పనికిరాకపోయినా.. తక్కువ ధరకు కొని.. మార్కెట్ ధర పెంచుకుని దోపిడీ చేశారు. జగన్ చేసిన కుంభకోణాలన్నీ పైకి కనిపిస్తాయి.. ఈ కుంభకోణం మాత్రం ఎవరికీ

కనిపించకుండా చేశారు. మళ్లీ తానే అధికారంలోకి వస్తానని అడ్డగోలుగా చేశారు.. ఇప్పుడు ఆయనే ముందు జైలుకు వెళ్తాడని బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎంతకాలమీ ప్రజా వంచన

హైదరాబాద్,జూలై9 అక్షరం న్యూస్)

వికసిత భారత్ పేరుతో ఇక ఎంతోకాలం అద్భుత ప్రసంగాలనే చేయలేం. రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ అక్కడా.. భారత్ వెలిగిపోతోందని మాట్లాడారు. బ్రహ్మాండగా అభివృద్ధి చెందిందని, ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. ఆర్థికంగా ఎదిగిందని అన్నారు. అనేక రంగాల్లో ముఖ్యంగా రైల్వే, విద్యుత్ రంగాల్లో అద్భుత ప్రగతిని సాధించామని అన్నారు. నిజంగానే అభివృద్ధి చెందితే ప్రజల బతుకులు ఎందుకు దౌర్భాగ్యంగా ఉన్నాయో తెలుసుకోలేకపోతున్నారు. రూపాయి ఎందుకు బలహీనపడుతుందో చెప్పడం లేదు. నిరుద్యోగుల ఆక్రందనలు ఎందుకు పట్టించుకోవడం లేదు. ధరలు అందకుండా పోతున్నా ఎందుకు చర్యలు కోవడం లేదు. ఇవన్నీ దాచి భారత్ పరుగులు పెడుతుందని, అభివృద్ధితో దూసుకుపోతుందని ఎలా చెప్పగలుగుతున్నారు. సొంత డబ్బా కొట్టుకోవడంతోనే అమృత కాలం సాగుతోంది. ప్రజలు సజావుగా.. సక్రమంగా బతకడానికి అవసరమైన పరిస్థితులు ఉంటేనే ప్రజలు అమృతకాలం గొప్పదని భావిస్తారు. కాలం మంచిగా ఉండాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి ఉండాలి. ప్రజలకు మేలు చేయాలన్న తపనా ఉండాలి. ప్రజలకు బతుకుపై భరోసా కల్పించేలా పాలకుల విధానాలు కూడా ముఖ్యం. ఇవన్నీ ఉంటే ప్రజలు మరింత కష్టపడ గలరు. దేశ అర్థిక పురోభివృద్దిలో తమ చెమటను రంగరించగలరు. ముందుగా ఈ దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలి. కులాలకతీతంగా అభివృద్ధి సాగాలి. కులాల ఆధారంగా పేదరికాన్ని నిర్ధారించ లేమని గుర్తించాలి. కులగణన అంటున్న వారు...భారత్‌ను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను పటిష్ఠం చేస్తున్నారని భావించాలి. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. కులమతాలు అవసరం లేదంటున్న రాజకీయ నాయకులు ఈ విషయంలో ద్వంద్వ నీతిని పక్కన పెట్టాలి. ఒకేదేశంలో ఒకే చట్టం ఉండాలి. అది ఎవరికైనా ఒకే విధంగా ఉండాలని కోరుకోవాలి. ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉండడం వాంఛనీయమే. సమాజంలో ఏ వర్గమైనా ఇవాళ వెనకబడి ఉండడానికి, కొద్ది మంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కావడమే కారణంగా చూడాలి. ఈ అసమనాతలను తొలగించేలా పాలనా



పరమైన చర్యలు తీసుకోవాలి. 50 శాతం సంపద కేవలం మూడు శాతం జనాభా చేతుల్లో ఉండడం వల్ల పేదలు మరింత పేదులగా మారారు. అత్యధిక జనాభా రెండుపూటల భోజనం చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నదని గుర్తించడం లేదు. అన్నధాన్యాలు పండుతున్నా పస్తులు ఉండాల్సిన ఖర్మ పడుతోంది. పేదరికం, అత్యాచారాలు, అవమానాలు, అణిచివేత ఈ దేశంలో సర్వసాధారణ విషయాలుగా మారయి. ఈ దేశంలో నిరుపేదలైన ఆదివాసులు చిన్నచిన్న నేరాలపై ఏళ్లతరబడి బెయిలు లేకుండా జైళ్లలో మగ్గు తున్నారు. ప్రధాని మోదీ పదేపదే మరో పాతిక సంవత్సరాల అమృత కాలంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు వికసిత భారత్ అంటూ కొత్త నినాదాం ఎత్తుకున్నారు. దేశం ఎలా ఉండాలో చెబుతున్నారు. తీసుకుంటున్న చర్యలు ఎలా సాకారం కాబోతున్నాయో చెబుతున్నారు. కానీ దానికన్నా ముఖ్యం ప్రజలు ఈ దేశంలో స్వేచ్ఛగా బతకగలిగేలా పరిస్థితులు రావాలి. బతుకుతామన్న ధీమా కూడా ముఖ్యమే. ఉద్యోగం లేదా ఉపాధి ఎంచుకుని బతుకుతామన్న భరోసాకు తగ్గట్లుగా పరిస్థితులు కల్పించాలి. ధరలను అదుపు చేయగలగాలి. ప్రధానమంత్రిగా మోడీ ఈ దేశంలో సామాజిక, ఆర్థిక, లైంగిక, చట్టపరమైన అసమానతలపై మాట్లాడడంలో తప్పు లేదు. కానీ సామాన్యులు వీటిని పాటిస్తూనే.. బతకు దెరువు ఎలా అన్న బెంగలో ఉండరాదు. ఇకపోతే ఇవన్నీ చిత్తశుద్ధిగా అమలు చేస్తూ..ప్రజల్లో విశ్వాసం కలిగిస్తే..పాలకులను వారే అక్కున చేర్చుకుంటారు. ప్రజల మద్దతు పొందేందుకు అప్పుడు ఎత్తులు జిత్తులు వేయాల్సిన అవసరం లేదు. తగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తే తద్వారా ప్రజలను ఆకర్షించి

విస్తరించగలిగిన శక్తి దానతంతట అదే సమకూరుతుంది. అప్పుడు అధికారం కోసం ఎలాంటి అనారోగ్య కరమైన చర్యలకు పాల్పడాల్సిన అవసరం ఉండదు. దేశంలో అవినీతికి, కుంభకోణాలకు పాల్పడుతున్న శక్తుల్నీ ఏకమవుతు న్నాయని విరుచుకుపడిన మోదీ, వారి భరతం పట్టడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నదే అనుమానం. కాళేశ్వరంలో అవినీతి జరిగితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. జగన్, కెసిఆర్‌ల అవినీతి గురించి పదేపదే మాట్లాడుతున్న బిజెపి నేతలు ఒక్క చిన్న చర్య కూడా తీసుకోలేక పోయారు.ప్రజల్లో విశ్వాసం కల్పించే బదులు రాజకీయ అవకాశ వాదం అవలంబిస్తూ వస్తున్నారు.పార్టీలను చీల్చడం, తమకు అనుకూలంగ ఆప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం మోడీ దృష్టిలో అభివృద్ధి అవుతుందేమో. కేవలం ప్రతిపక్షాలపై మాత్రమే అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు ఎలా విశ్వసిస్తారన్నది కూడా గమనించాలి. అవినీతిపరులపై చర్యలు తీసుకుంటామన్న మోదీ ఉపన్యాసాలకు విలువ లేదని కూడా తేలిపోయింది. మోదీ హయాంలో బీజేపీ సైద్ధాంతిక విలువలకు తిలోదకాలు ఇచ్చింది. ఇతర పార్టీలతో పోలిస్తే బీజేపీ ఒక విశిష్టమైన పార్టీ అని చెప్పుకోలేని దుస్థితిలో ఏర్పడింది. ఎన్నికల్లో గెలిచేందుకు ఎటువంటి దుష్కార్యాల కైనా వెనకాడదని నిరూపించుకుంటోది. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీయడం, కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడవేయడం అన్న సూత్రాల ఆధారంగానే పాలన సాగుతోంది తప్ప ..ప్రజలకు మంచి చేయడం ద్వారా పాలన సాగడం లేదని గ్రహించాలి. ప్రధాని మోడీ చెప్పినట్లు దేశం పురోగమించిందటే ఉఆధి పెరగాలి. ఉద్యోగాల కల్పనా జరగాలి. అవినీతి నేతలను బొక్కలో తోయాలి. ఇవేవీ జరగడం లేదంటే.. మోడీ మాటల్లో నిజం లేదని గుర్తించాలి. ఇదే వికసిత భారత్ అనుకుంటే చేసేదేమీ లేదు.

# ఆనాడు టిఆర్ఎస్ కరెక్ట్...నేడు కాంగ్రెస్ ద్రోహం

- **చేరికలపై నాలుక మడతేసిన కెటిఆర్**
- **కాంగ్రెస్‌ను తప్ప పడుతూ విమర్శలు**
- **అయినా ఆగని కాంగ్రెస్ ఆకర్షణలు**

హైదరాబాద్,జూలై9(అక్షరం న్యూస్)

రాజ్యాంగ బద్ధంగా అంటే..పార్టీలోని మెజార్టీ సభ్యులను విలీనం చేసుకుంటే తప్పులేదు..ఒక్కొక్కరిని చేర్చుకుంటేనే తప్పు...మేం పార్టీని రాజ్యాంగ బద్ధంగా విలీనం చేసుకున్నాం... కాంగ్రెస్ అలా చేయలేదు.. అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తాజాగా ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టారు. అంటే కాంగ్రెస్ ఇప్పుడు ఏకబిగిన చట్టబద్ధంగా, ఎమ్మెల్యేలను వన్ థర్డ్ మెజార్టీతో విలీనం చేసుకోవాలన్న సూచన చేసినట్లు అయ్యింది. అయితే గతానికి భిన్నంగా కాంగ్రెస్ ఒకకో ఎమ్మెల్యేను చేర్చుకుంటోంది. ఇది నూటికినూరు పాల్లు తప్పే. ఈ విషయంలో అన్ని పార్టీలు ఇలాంటి వెర్రి చేష్టలే చేశాయి. ఎలా చేసినా...అధికారంలో ఉన్న పార్టీలు విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. అందుకు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ మినహాయింపు కాదు. దీనిపై ఇప్పుడు కెటిఆర్ వగచినా లాభంలేదు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చట్టసభల్లో బలం పెంచుకునే ప్రయత్నం



చేస్తోంది. ఒకవైపు ఎమ్మెల్యేలు, మరోవైపు ఎమ్మెల్సీలను చేర్చుకుంటూ.. అసెంబ్లీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అడుగులు వేస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు ముందే శాసనమండలిలో తిరుగులేని పార్టీగా అవతరించాలని చూస్తోంది. అలాగే బిఆర్ఎస్‌ను కూడా దెబ్బతీసి ప్రతిపక్ష హోదా లేకుండా చేసే పనిలో పడింది. గతంలో కెసిఆర్ ఇదే చేశారు. ఇప్పుడు రేవంత్ అదే చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణ శాసనమండలిపై కాంగ్రెస్ పార్టీ సీరియస్ ఫోకస్

పెట్టింది. ఇప్పటికే ఎమ్మెల్యేల ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపి సీరియస్‌గా అమలు చేస్తున్న కాంగ్రెస్.. అసెంబ్లీ సమావేశాల్లోపు బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునేందుకు సీఎం రేవంత్ కసరత్తు ముమ్మరం చేశారు. అటు మండలిపై కూడా గురిపెట్టి.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్సీలను వరుసగా చేర్చుకుంటున్నారు. మెల్లగా మండలిలో బలం పెంచుకుంటున్నారు. మండలిలో గవర్నర్ కోటాలో రెండు ఖాళీలుండగా.. ప్రస్తుతం 39మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇందులో బీఆర్ఎస్‌కు 19మంది, కాంగ్రెస్‌కు 13మంది, బీజేపీ 1, ఎంఐఎం 2, స్వతంత్రులు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంపీ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ బలం ఐదుగురు ఎమ్మెల్సీలే. ఎంపీ ఎన్నికల సమయంలో పట్నం మహేందరం రెడ్డి చేరికతో అది ఆరుకు చేరింది. ఇటీవల ఒకేసారి ఆరుగురి చేరికతో.. కాంగ్రెస్ బలం 12కు పెరిగింది. తాజాగా చల్లా వెంకట్రామిరెడ్డి సీఎంను కలవడంతో ఆయన చేరిక కూడా లాంఛనమే అని తెలుస్తోంది. దీంతో మండలిలో కాంగ్రెస్ బలం 13కు చేరనుంది. బీఆర్ఎస్‌కు చెందిన చాలామంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తమకు తదుపరి హామీ ఇస్తే అన్న రీతిలో చేరేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే పార్టీ పాలసీ ప్రకారం ముందే హామీ ఇవ్వలేమని పార్టీలో చేరితే మాత్రం సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యనేతలు భరోసా ఇస్తున్నారు. మండలిలో 2/3 మెజారిటీ సాధిస్తే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేయొచ్చు అనే భావనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. మరో 9 మందిని పార్టీలోకి ఆకర్షించి 2/3 మెజారిటీ కంప్లీట్ చేసే యోచనలో ఉంది కాంగ్రెస్. పెద్దల సభలో బలం పెంచుకుని.. హస్తగతం చేసుకోవాలని.. కాంగ్రెస్ భావిస్తోంది. అంతేకాదు భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకొచ్చే కీలక బిల్లులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మండలిలో మెజారిటీ చాలా అవసరం. ఎమ్మెల్సీలతో మాట్లాడే బాధ్యతను సీఎం రేవంత్ పలువురు మంత్రులకు అప్పచెప్పినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మండలి విషయంలో వేగంగా అడుగులు వేయడానికి కారణాలు లేకపోలేదు. తాను ప్రత్యక్షంగా కాంగ్రెస్‌లో చేరకపోయినా.. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తన కొడుకు అమిత్ రెడ్డి రాజకీయ భవిషత్తు కోసం కాంగ్రెస్ పార్టీలో చేర్పించి కేసీఆర్ కు షాక్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మండలి చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అందుకే అసెంబ్లీ సమావేశాలకు ముందే మెజార్టీ ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లోకి చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు గుత్తా కూడా సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఆషాడానికి ముందే టాస్క్ పూర్తి చెయ్యాలని, బీఆర్ఎస్ వైఫల్యాలు వారితోనే చెప్పించాలని కాంగ్రెస్ భావిస్తోంది. కొన్నిచోట్ల చేరికలను స్వాగతిస్తుంటే, మరికొన్ని చోట్ల వ్యతిరేకత వినిపిస్తోంది. అందుకే ఈ చేరికలపై బిఆర్ఎస్ ఏడుపు మొదలు పెట్టింది. ఇలాంటి అనుభవం తమకు కూడా వస్తుందని ఆనాడు ఊహించలేక పోయింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న విధానాన్ని విమర్శిస్తోంది.

# కల్కి చిత్రం ఓ అద్భుత దృశ్యకావ్యం

### నాగ్ అశ్విన్‌కు మహేశ్ బాబు అభినందనలు

హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' పై ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. విడుదలైన రోజు నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు ఈ చిత్రబృందాన్ని అభినందిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి అభిప్రాయాన్ని తెలుపగా.. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు ఎక్స్ వేదికగా కల్కి టీమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తనదైన శైలిలో మూవీపై రివ్యూ ఇచ్చారు. కల్కి ఓ అద్భుతం.. జస్ట్ వావ్. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. ప్రతి ఫ్రేమ్ కళాఖండంలా ఉంది. అమితాబ్ బచ్చన్ స్క్రీన్ ప్రజెన్స్‌కు ఎవరూ సరితూగరు. కమల్ హాసన్ ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ప్రభాస్ గొప్ప క్యారెక్టర్‌లో చాలా సులభంగా నటించారు. దీపిక ఎప్పటిలాగే అద్భుతంగా కనిపించారు. ఇంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న వైజయంతీ మూవీస్‌కు అభినందనలు అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు స్పందిస్తూ.. ధన్యవాదాలు చెప్పారు. 'మీ అభినందనలు అందుకోవడం మా టీమ్‌కు

ఆనందంగా ఉంది' అని రిప్లై ఇచ్చారు. నిర్మాణసంస్థ కూడా మహేశ్‌కు థ్యాంక్స్ చెప్పింది.'కల్కి 2898 ఏడీ' విడుదలకు ముందు నుంచే అమెరికాలో ప్రభంజనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. అక్కడి ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పిన నాగ్ అశ్విన్ వారితో కలిసి ఈ సినిమా వీక్షించనున్నారు. అమెరికాలోని బి÷-గగెస్ట్ ఐమాక్స్‌లో




శనివారం మధ్యాహ్నం ఆయన ఆడియన్స్‌తో కలిసి కల్కి చూడనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ పోస్టర్ విడుదల చేసింది. మరోవైపు కల్కి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటికీ హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో త్వరలోనే ఈ చిత్రం రూ.1000 కోట్లు సొంతం చేసుకోవడం ఖాయమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వీడియో








### భారతీయుడు బృందానికి సిఎం రేవంత్ అబినందనలు

హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

భారతీయుడు2' చిత్ర బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ,సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో సీక్వెల్‌గా తెరకెక్కిన భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న గ్రాండ్‌గా విడుదలకాబోతోంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇప్పుడీ సినిమా యూనిట్.. సీఎం రేవంత్ రెడ్డి షరతును పాటించి ఓ వీడియోను విడుదల చేశారు. అందుకుగానూ సీఎం చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. టీవల సీఎం రేవంత్ రెడ్డి సినిమాల విడుదలకు ముందు టికెట్ల ధరలను పెంచాలని మా వద్దకు వచ్చేవారు తప్పని సరిగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ వీడియోను చేయాలని షరతు విధించారు. డ్రగ్స్‌పై మెగాస్టార్ చిరంజీవి చేసిన ఓ వీడియో గురించి చెబుతూ.. ప్రతి ఒక్కరూ అలా అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని 'భారతీయుడు2' మీడియా సమావేశంలో ఓ మీడియా పర్సన్ చిత్రయూనిట్‌ని ప్రశ్నించగా.. హీరో సిద్దార్థ్ కల్పించుకుని.. 'ఇప్పటి వరకు ఏ సీఎం కూడా మీరు ఇది చేస్తే, మేము అది చేస్తామని చెప్పలేదు' అంటూ వ్యంగ్యంగా సమాధాన మిచ్చారు. కానీ మీడియా సమావేశం అయిన కాసేపటికే తన మిస్టేక్‌ను తెలుసుకుని.. సారీ చెబుతూ, సీఎం రేవంత్ రెడ్డి షరతు తప్పకుండా పాటిస్తామని ప్రకటించారు. అనంతరం కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్, సిద్దార్థ్, సముద్రఖని.. డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ.. ఓ వీడియోని విడుదల చేశారు. ఈ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. 'డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నానికి మద్దతుగా కమల్ హాసన్, శంకర్, సిద్దార్థ్, సముద్రఖని కలిసి ఈ అవగాహనా వీడియో రూపొందిం చడం హర్షించదగ్గ విషయం. ఈ సినిమా బృందానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# టూ పీసెస్ డ్రెస్ వేసుకోమన్నాడు

### అలనాటి ఫోటో షూట్ గుర్తు చేసుకున్న మనీషా

హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)


'బొంబాయి'తో దక్షిణాది సినీప్రియులకు చేరువయ్యారు నటి మనీషా కొయిరాల. ఆ సినిమా విజయం తర్వాత పలు కోలీవుడ్ చిత్రాల్లో నటించి మెప్పించారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని మనీషా తాజాగా గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఫొటోషూట్‌లు చేస్తామని కొందరు అడిగేవారు. ఆ సమయంలో ఓ ఫొటోగ్రాఫర్ నన్ను తెగ ప్రశంసించాడు. నేను సూపర్‌స్టార్ అవుతానంటూ పొగిడాడు. ఆ తర్వాత టూ పీసెస్ డ్రెస్ తీసుకొచ్చి వేసుకోవాలని సూచించాడు. నేను స్విమ్మింగ్ చేసే సమయంలోనే ఇలాంటి డ్రెస్‌లు వేసుకుంటానని.. సినిమాల్లో అవకాశాల కోసం ఇలాంటి డ్రెస్‌లు వేసుకోను అని నిర్మొహమాటంగా చెప్పేశాను. దీంతో ఆయన నన్ను తిట్టి అక్కడినుంచి వెళ్లిపోయాడు. 'కరగడానికి నిరాకరించే మట్టిముద్ద నుంచి ఎవరూ బొమ్మను తయారుచేయలేరు' అని



అన్నాడు. నేను ఆ మాటలను ఇప్పటికీ మర్చిపోలేదు. అందరి మనస్తత్వం ఒకేలా ఉండదని అర్థం చేసుకున్నా. పెద్ద సెలబ్రిటీ అయ్యాక అతడే వచ్చి నాకు ఫొటోషూట్ చేశాడు' అని మనీషా గుర్తుచేసుకున్నారు. 1991లో ఇండస్ట్రీకి వచ్చిన మనీషా ఆతర్వాత పలు భాషల్లో వరుస హిట్ చిత్రాల్లో నటించి అలరించారు. 'బొంబాయి'తో తెలుగు ప్రేక్షకులకు అభిమాన నటిగా మారారు. 2012లో ఆమె అండాశయ క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు

వెల్లడించారు. 2014లో దానినుంచి కోలుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బారినపడడంతో కొన్నేళ్లపాటు విరామం తీసుకున్న ఆమె ఇటీవల సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌లో మల్లికాజాన్‌గా తన నటనతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. త్వరలోనే ఈ వెబ్‌సిరీస్ రెండో భాగం ప్రారంభం కానుంది..

# ఓ ముసలి నక్క అంటూ..హరీష్ శకర్ వార్నింగ్



హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా పెట్టిన పోస్ట్ సంచలనం రేపుతోంది.హరీశ్ శంకర్ తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో పాటు అభిమానులకు రిప్లయ్ ఇస్తూ వారికి ఎప్పుడూ టచ్‌లో ఉంటారు. అయితే,కొన్నిసార్లు ట్వీట్స్ వార్ కూడా జరుగుతూ ఉంటుంది. ఇపుడు అలాంటి స్టాం÷-రగ్ వార్నింగ్ ఒకటి ట్విట్టర్ దీద్వారా షేర్ చేశారు. వివరాల్లోకి వెళితే..ప్రస్తుతం డైరెక్టర్ హరీష్ శంకర్ రెండు సినిమాలను తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నారు.అందులో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ కాగా మరొకటి రవితేజతో మిస్టర్ బచ్చన్.ఈ నేపథ్యంలోనే మొన్నటికి మొన్న ఉస్తాద్ భగత్ సింగ్ ఆగిపోతుం దంటూ ఓ నెటిజన్ నుంచి కామెంట్స్ వినపడగా గట్టి వార్నింగ్ తో ఇచ్చిపడేశాడు. ఇక తాజాగా మిస్టర్ బచ్చన్ మీద గత కొన్ని రోజులుగా పలు కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఎందుకంటే, ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకుని వచ్చే నెల ఆగష్టు 15న రిలీజ్ కు రెడీ అవుతుంది. దీంతో ఈ సినిమాకి సంబంధించి గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు ఊపందుకుంటున్నాయి.కొంత మంది జర్నలిస్టులు కూడా ఈ సినిమాకి సంబంధించిన లీకులు ఇస్తు వస్తున్నారు.అయితే సినీ సర్కిల్ లో వినిపిస్తున్న గుసగుసల మేరకు..ఒక సదరు జర్నలిస్ట్ గురించి డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా చేసిన ట్వీట్..ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. 'రిలీజ్ దగ్గర పడుతుంది కదా, ఏం పోస్ట్ చేసిన భయపడి తగ్గుతాడు అని ఒక ముసలి నక్క మళ్ళీ మొదలు పెడుతోంది. దయచేసి అలాంటి అపోహలు పెట్టుకోవద్దని మనవి..నా జోలికొస్తే రేపు రిలీజ్ అయినా వదలను'అంటూ హరీష్ శంకర్ వార్నింగ్ ఇచ్చారు. అయితే,ఎవరిపై ఇంతటి కామెంట్స్ చేశాడనేది క్లారిటీ రావాల్సి ఉంది

# కిరణ్ అబ్బవరం మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ నేటికి వాయిదా



హైదరాబాద్,జూలై9అక్షరం న్యూస్)

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం నుంచి రిలీజ్ అవ్వాల్సిన 'క..క'ఐం టైటిల్ పోస్టర్ వాయిదా పడినట్లు సమాచారం. అయితే,'ఐం'టైటిల్ పోస్టర్ కొన్ని కారణాల వల్ల జూలై 10న విడుదల కానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్ర ట్రైలర్ ను జులై 13న లేదా 14న ఏదో ఒక తేదీన మేకర్స్ రిలీజ్ చేసే అవకాశం ఉంది.అయితే,రేపు జరగబోయే టైటిల్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ లో ట్రైలర్ రిలీజ్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.అయితే,నేడు టైటిల్ ప్రకటన వాయిదా పడటానికి గల కారణం ఏంటంటే..సినీ ఇండస్ట్రీలో ముహూర్తాలకు,మంచి రోజులను తప్పకుండా పాటిస్తారు.ఇంకొందరు అయితే మంచి రోజు లేనిదే సెట్లో కూడా అడుగు పెట్టరు.ఈ నేపథ్యంలో ఈ రోజు ఆషాడం మంచి ముహూర్తం లేని కారణంగా టైటిల్ ప్రకటనను మేకర్స్ వాయిదా వేసింనట్లు సమాచారం.శ్రీచక్ర ఎంటర్ టైన్ మెంట్స్,కిరణ్ అబ్బవరం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను సుజీత్,సందీప్ ఇద్దరు దర్శకులు తెరకెక్కిస్తున్నారు. పీరియాడికల్ కథతో వస్తున్న ఈ సినిమాకు మేకర్స్ రూ.20 కోట్ల బ్జడెట్ ఖర్చు చేస్తున్నారట.నిజానికి కిరణ్ అబ్బవరం లాంటి హీరోపై రూ.20 కోట్ల బ్జడెట్ అంటే చాలా ఎక్కువ అనే చెప్పాలి.ఒకరకంగా మేకర్స్ రిస్క్ చేస్తున్నట్టే.కానీ,వారు ఎంచుకున్న కథపై నమ్మకంతోనే కిరణ్ పై అంత పెట్టడానికి సిద్దమయ్యారట.

ఇప్పటికే సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉందట.త్వరలోనే మిగతా పనులన్నీ కంప్లీట్ చేసుకొని అక్టోబర్ లో విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారట మేకర్స్.ఇక ఈ న్యూస్ తెలిసి కిరణ్ అబ్బవరం ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.గ్యాప్ ఇచ్చినా పరవాలేదు..పాన్ ఇండియా సినిమాతో వస్తున్నారు కిరణ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.మరి కిరణ్ అబ్బవరం చేస్తున్న మొదటి పాన్ ఇండియా మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకోనుందో చూడాలి.కాగా ఈ చిత్రాన్ని కిరణ్ కాబోయే భార్య రహస్య గోరక్ దగ్గరనుండి పర్యవేక్షిస్తున్నారు.



కిరణ్ అబ్బవరం కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.ఆయన నుండి చివరగా వచ్చిన సినిమా రూల్స్ రంజన్.జ్యోతికృష్ణ డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది.దాంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్నాడు కిరణ్.ఆ సమయాన్ని తన తరువాతి సినిమాను పక్కాగా ఎ÷-లాన్ చేసుకోవడనికి ఉపయోగించుకున్నాడు.మరి రాబోయే ఈ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకోనున్నాడో చూడాలి.

# కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డ్‌పై నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**- సిపిఎం నేత వై విక్రమ్**



**ఖమ్మం తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్) :** ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ కు కూడా తీవ్ర ఆటంకాలు కల్గే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ కు ఈమేరకు వినితిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డు కు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారు అని, కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్టర్ గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిభందనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్ లను కార్పొరేషన్ అధికారులు చెక్ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిభందనలు ప్రకారం లేని బిల్డింగ్ లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం, ఎస్ కె షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను సాగుదారులుగా గుర్తించి, భరోసా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి





**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**- కౌలు సమస్యలపై గ్రామాల్లో సర్వే..**

**ఖమ్మం/వైరా జూలై 9 (అక్షరంన్యూస్):** వైరా: కౌలు రైతులకు ప్రభుత్వం సాగు దారులు గా గుర్తించి రైతు భరోసా బ్యాంకు రుణాలు మంజూరు మార్కెట్ క్రయ విక్రయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ కౌలు సమస్యలు అధ్యయన సర్వే లో భాగంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో లాలా పురం లో మంగళవారం కౌలు రైతుల కుటుంబాలను సాగు సమస్యలపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో కౌలు రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కౌలు దారి చట్టం 2011 అమలులోకి తెచ్చిందని 2011 చట్టం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వ బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు సాగుదారులను గాలికి వదిలేసి రైతులుగా గుర్తించలేదని అన్నారు కౌలు సాగుదారులు సర్వే సందర్భంగా ఆత్మగౌరవం కోసం కౌలు సాగు చేస్తున్నామని సంఘంలో గౌరవం ఉంటుందని కూలికి బదులుగా కౌలు సాగు చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నామని గత నాలుగు సంవత్సరాలలో మిర్చి పంటకు వచ్చిన తెగుళ్లుమూలంగా లక్షల రూపాయలు నష్టపోయామని పత్తి దిగుబడి తగ్గి మార్కెట్లో ధర లేకపోవడంతో నష్టం వచ్చిందని సర్వే బృందానికి తెలిపారు గిట్టుబాటు ధరలు కల్పిస్తే నష్టనిహరణ చర్యలు తీసుకోవచ్చని మరొకవైపు విత్తనాలు ధర, ఎరువులు పురుగుమందులు ధరలు ప్రతి సంవత్సరం 10 నుంచి 20 శాతం పెరిగాయని రైతు మద్దతు ధర మాత్రం నామమాత్రంగా ప్రభుత్వం పెంచింది అన్నారు మార్కెట్లో పంట విక్రయం సందర్భంగా రైతు ప్రభుత్వం ప్రకటించిన ధర కూడా పొందలేకపోతున్నాడని కౌలు రైతులు మెజార్టీగా మిర్చి పత్తి సాగు చేస్తుంటే మిర్చి పంటకు మద్దతు ధర లేదని రైతులు తెలిపారు ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ సంస్థలు వ్యక్తులు పై ఆధారపడి పంట పెట్టుబడి సమకూర్చుకుంటున్నామని , వడ్డీ రాయితీ రుణమాఫీ కౌలు రైతులకు అవకాశం లేకుండా పోయింది అని కౌలు రైతులను సాగు దారులు గా గుర్తించి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ డి పాషా, వినయ్, గోపాలరావు, ప్రభాకర్, భూషణం, బాబు, సతీష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి





**- తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**

**ఖమ్మం/ తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భాజపా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అన్నారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతాంగ సమస్యలపై వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం తల్లాడ డిప్యూటీ తాసిల్దార్ కు తల్లాడ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు కోఆపరేటివ్ సెల్ జిల్లా కన్వీనర్ తేజావత్ బాలాజి నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలుగా వస్తున్న రైతాంగానికి ఇంతవరకు రుణమాఫీ రైతు భరోసా కౌలు రైతులకు రైతు భరోసా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతులకు రైతు బీమా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ఇస్తానని ఆనాడు ఎన్నికలలో ప్రకటించి ఎన్నికల లోవిజయం సాధించి నేటి వరకు ఇంతవరకు అమలు పరచ లేదన్నారు తక్షణమే వారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కార్యచరణ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం యావత్తు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సందర్భంలో పెట్టుబడుల కోసం రుణమాఫీ చేస్తారని రైతు భరోసా ఇస్తారని కొండంత ఆశతో ఎదురుచూస్తున్న రైతాంగానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశే మిగిల్చింది రైతులు మధ్య దళారీలు వద్దకు వడ్డీ వ్యాపారస్తులు వద్దకు వెళ్లి నూటికి రెండు రూపాయల నుంచి పది రూపాయల వరకు బంగారం భూములు కుదువ పెట్టి వ్యవసాయ అవసరాలకు అప్పులు తెచ్చుకుంటున్న పరిస్థితి నేడు రైతాంగానికి ఉన్నది ఈ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఏం చెప్పిందో వారు ఒక్కసారి గమనించాలి కనుక క్షణమే రైతాంగ అవసరాలు అయినటువంటి రుణమాఫీ రైతు భరోసా వ్యవసాయ కౌలు రైతులకు రైతు భరోసా వ్యవసాయ కూలీలకు కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అంతేకాకుండా చీడపీడలతో ప్రకృతి విపత్తులతో నష్టపోయినటువంటి వ్యవసాయదారులందరికి కూడా పంటల బీమా పథకాన్ని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతు బీమాను రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఈ సమస్యలు పరిష్కరించేంత వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, నాయకులు దళిత మోర్చా మండల అధ్యక్షుడు గొల్లమందల నరేష్, సంగీతం సాయి, చందు, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, ఎల్లంకి సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో వైభవపేతంగా పీర్ల సావడి దర్గా ప్రారంభం..





**- దర్గాను ప్రారంభించిన రాయల తిరుమలయ్య..**
**- ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు..**



**ఖమ్మం/తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్ :** తల్లాడ పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ముస్లిం సోదరుల పీర్ల సావడి దర్గాను మంగళవారం ప్రారంభించారు. తల్లాడ పట్టణానికి చెందిన పెద్దలు రాయల తిరుమలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రాయల రాము, గుంటుపల్లి వెంకటయ్య, గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి.వి.ఆర్), వ్యాపారవేత్తలు నంబూరు మోహన్ రావు, నంబూరు నారాయణరావు, తదితర గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నూతన వస్త్రాలు ధరించి హస్సెన్, హుస్సేన్ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. డప్పు వాయిద్యాలు, మేళ్ళ తాళాల నడుము ఉత్సాహంగా దర్గా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రముఖులకు పీర్ల ముజావర్ షేక్. ఈసూబ్ తో పాటు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## అష్టగుర్తిలో గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**ఖమ్మం/ వైరా జూలై 9 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్, మలక్పేట గుండెకు సంబంధించిన పరీక్షలు, బీపీ షుగర్, శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేశారు. అదేవిధంగా అంకురా ఆసుపత్రి వారు చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన గుమ్మా రోశయ్యను అభినందనలు తెలిపారు. సందర్భంగా గుమ్మారో మాట్లాడుతూ స్వగ్రామానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో వర్షాకాలం నేపథ్యంలో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందునా ఉచితంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి గ్రామస్తులకు, ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీత్ల పండుగ రాష్టంలో ఒకేరోజు జరుపుకోవడం సంతోషం..

**- ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ధర్మ దశరథ్ నాయక్..**





**ఖమ్మం/తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో మల్చూర్ తండా గ్రామంలో సీత్ల పండుగ లంబాడీల సాంప్రదాయ ప్రకారం ఈ పండుగను మంగళవారం రంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులు ఒకేరోజు ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పండుగ జరుపుకున్నట్టు అన్ని పండుగలు అదేవిధంగా జరుపుకోవాలని వారు బంజారా సోదరులను కోరారు. శీతల పండుగ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్రములో ఉన్న ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని తండాలో ఉన్న నాయక్ కార్బారి ఆ సాతిభవానిలను వారు పూజించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ లింగా నాయక్, మాన్సింగ్ నాయక్, బిక్కు నాయక్ యేసు నాయక్, జోగానాయక్, చమ్మన్ నాయక్, వాలియా నాయక్, సక్రియ నాయక్, మీరు నాయక్, సైదా నాయక్, బాలు నాయక్ ,హుసేని బాయి, బద్రి భాయి, సైది బాయి, పద్మాబాయి, దివిలి బాయి, తిరుపాబాయి, అమర్ సింగ్ నాయక్, తండా వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై లాయర్ల దీక్షకు ప్రజా సంఘాల సంఘీభావం



**ఖమ్మం/తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్)ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులో వచ్చే విధంగా తీసుకొచ్చిన నూతన చట్టాల ను నిరసిస్తూ ఖమ్మం కోర్టు ఎదుట లాయర్లు తలపెట్టిన నిరసన దీక్షకు మంగళవారం ప్రజా సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ కొత్త చట్టాల రూపకల్పన సందర్భంగా పార్టీలు , ప్రజా సంఘాలు , మేధావులు , విద్యావంతులు , లాయర్లను సంప్రదించకుండా , చర్చించకుండా ఏకపక్షంగా చట్టాల అమలుకు పూనుకోవడం వల్ల తీవ్రమైన సంక్షోభం తో పాటు అమితమైన నష్టాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజాస్వామిక దేశంలో ఏ చట్టమైన ప్రజాస్వామ్యక బద్ధంగా ప్రవేశపెట్టాలని అలా కాకుంటే ప్రజలకు తీవ్రమైన నష్టాలు జరుగుతాయని ఆరోపించారు . కేవలం తమ పార్టీ ఎదుగుదలకు తమ లబ్ధికి కేంద్ర ప్రభుత్వం లోని మధ్య జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు . గతంలో పోలీస్ కస్టడీ 15 రోజులు కాగా నేడు ఈ కొత్త చట్టాల వల్ల 60 నుండి 90 రోజుల వరకు కస్టడీని పొడిగించడం వలస చట్టం ను గుర్తుకు తెచ్చుతుందన్నారు . సత్వర న్యాయం కోసం మరింత నాణ్యమైన న్యాయం కోసమే ప్రవేశ పెట్టాము అనే ఈ చట్టాలతో న్యాయం కాకుండా అన్యాయమే జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు . ఈ చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసి , అందరితో చర్చించి , ఏకాభిప్రాయాన్ని సాధించి , అందరికీ ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దిన అనంతరమే చట్టాల అమలుకు శ్రీకారం చుట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల బాధ్యులు బానోతు బద్రు నాయక్ , ఇతర ప్రజాసంఘాల బాధ్యులు పుల్లూరు నాగయ్య , వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు .

## వైరా గ్రంథాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం/ వైరా జూలై 9 (అక్షరంన్యూస్):** వైరా గ్రంథాలయాన్ని ఆస్మికంగా తనిఖీ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ .. వైరా గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థులకు అటువంటి వసతులు ఉన్నాయి బిల్డింగ్ పరిస్థితి ఏంటి కొన్ని వసతులు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదినేని సునీత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారం యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పల్లపు కొండలు, వాడపల్లి రామారావు, ఏదునూరి శ్రీను, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, మేదరి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..

**- పోలీసు శాఖలో కులవివక్షపై సీఎం స్పందించాలి..**
**- ఎస్ఐ కుటుంబానికి న్యాయం చేయాలి..**
**- తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) డిమాండ్**




**ఖమ్మం వైరా జూలై 9 (అక్షరంన్యూస్):** చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం లు డిమాండ్ చేశారు.అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందట నే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా సిపి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి కుల వివక్ష వేధింపులను వివరించిన ఫలితం లేకుండా ప్రాణం పొయింది అని వారు తెలిపారు,పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితులు, గిరిజనుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితులు, గిరిజనుల ప్రజలు, ఉద్యోగులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం లోపాలు ఉన్నాయని ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఎస్సై కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళిత, గిరిజన ఉద్యోగులు ,ప్రజలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యేకు మాట్లాడే హనుమాన్ గ్రంథం బహుకరణ



**జ్యోతి నగర్ జులై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి కృష్ణానగర్ లో లయన్ బెన్ని గోపాల్ త్రివేది తన నివాసానికి వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు మంగళవారం మాట్లాడే హనుమాన్ గ్రంథాన్ని బహుకరించారు. శివశంకర్ జిరాచించిన ఈ గ్రంథం 9 భాషల్లో ముద్రితమైంది. ఈ గ్రంథంలో ఉండే మైక్ ద్వారా చదవకుండానే మొత్తం గ్రంధాన్ని వినొచ్చు. ఈ గ్రంథాన్ని బహూకరించే కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఏ బి సి రెడ్డి కాంగ్రెస్ నాయకుడు ఆసిఫ పాషా బెన్ని గోపాల్ త్రివేది అన్నపూర్ణ ప్రియాంక త్రివేది తదితరులు పాల్గొన్నారు.

## హిందీ లెక్చరర్ ఉద్యోగం సాధించిన విశ్వజిత్ కాంబ్లె



**మద్నూర్ / జులై 09(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టి.జి.పి.ఎస్సి జూనియర్ లెక్చరర్ ఉద్యోగ ఫలితాలలో విశ్వజిత్ కాంబ్లె ఉద్యోగం సాధించడం జరిగింది. కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలం మద్నూర్ గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన విశ్వజిత్ కాంబ్లె హిందీ లెక్చరర్ పోస్టు సాధించడం జరిగింది. విశ్వజిత్ కుటుంబం పేదరికంలో ఉంటూ తండ్రి సంజీవ్ కాంబ్లె పిల్లలకు మంచి విద్యాభ్యాసం అందించి కొడుకు ఉజ్వల భవిష్యత్తు కు పునాది వేయడం జరిగింది. పేదరికం ఎన్ని అడ్డంకులు వచ్చిన తండ్రి ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి విశ్వజిత్ కాంబ్లె హిందీ విభాగంలో రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు సాధించడం తో బందు మిత్రులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది. హిందీ లెక్చరర్ విభాగంలో 450 మార్కులకు 340.859 మార్కులు సాధించి సత్త సాధించి గ్రామస్థులకు ఆదర్శంగా నిలువడం జరిగింది. పలువురు విశ్వజిత్ కు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సిద్ధప్ప వరకవి జయంతి వేడుకలు



**కోహెడ/సిద్దిపేట,జూలై 09(అక్షరం న్యూస్):** కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలో సిద్ధప్ప వరకవి 121వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సిద్ధప్ప ఆశ్రమంలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు శిష్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిద్ధప్ప రాసిన గ్రంథాల్లోని పద్యాలు పాటలు చదువుతూ భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కుమారుడు మాణిక్యలింగం, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలం



**కోహెడ/సిద్దిపేట,జూలై09(అక్షరం న్యూస్):** తెలంగాణలో వ్యవసాయ పనులు ప్రారంభమయి నెల రోజులకు పైగా కావస్తున్నా, ఇంతవరకు ప్రభుత్వం రైతులకు పెట్టుబడి కోసం ఇచ్చే రైతు భరోసా ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోహెడ సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు అన్నారు. కోహెడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం వర్షాకాల వ్యవసాయ పనులు నైరుతి రుతుపవనాల రాకతో జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కన్నా ముందే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించడంతో దుక్కులు దున్నడం, విత్తనాలు పెట్టడం వంటి పనులు అన్నీ దాదాపుగా పూర్తి కావస్తున్నవి. వరి నార్లు నాటుకు వచ్చినా నాట్లు వేయడానికి డబ్బులు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రతీ సంవత్సరం ఎకరానికి వర్షాకాలం ఐదు వేలు, యాసంగికి ఐదు వేల చొప్పున పంట పెట్టుబడి కోసం గత ప్రభుత్వం రైతులకు ఇచ్చేది. ఎన్నికల హామీలో భాగంగా ఆ పెట్టుబడి సహాయం ఫసలుకి ఏడు వేల ఐదు వందల చొప్పున ఇస్తామని హామి ఇచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం ఈరోజు వరకు పంట పెట్టుబడి సహాయం గురించి పట్టింపు లేకుండా ఎంతసేపు వాళ్ళ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక గురించి, మంత్రి వర్గ విస్తరణ గురించి డిల్లీ తిరగడానికే సరిపోతుంది. రోహిణి, మృగశిర, ఆరుద్ర కార్తెలు అయిపోయి పునర్వసు కార్తె వచ్చినా తెలంగాణ వెన్నుముకగా ఉన్న రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతులకు అన్యాయం చేయడమే. రైతులు నారు పోసుకుని నెల దాటి నారు ముదిరిపోతుంది, నాటు వేయాలంటే దున్నడానికి ఎకరానికి ఏడు వేలు, నాటు కూల్లు ఐదు వేలు, నారు పీకి మోయడానికి వెయ్యి, ఎరువులు రెండు వేలు... అంటే దాదాపుగా ఏకరాకి పదిహేను వేల ఖర్చు వస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగి నారు ముదిరితే ఈ వర్షాకాలం పంట సగం మంది రైతులు వదిలేసే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రభుత్వం స్పందించి రైతు భరోసా డబ్బులు వెంటనే జమ చేయాలి అని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలి




**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి....**
**- విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి**
**- సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**
**- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి....**
**- ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి: శాంతి కుమారి**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జులై.09/ అక్షరం న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ... వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించా లని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.

**ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రైడే పాటించాలి: కలెక్టర్**




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీటికై సంపులు నిర్మించాలని, వాటి ద్వారా వంటగదిపై ఉన్న ట్యాంక్ లో నీరు నింపాలని, మంచినీటికై వేరే సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలు భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి స్టీల్ బేసిన్లు ఏర్పాటు చేయాలని, వృధా నీరు ఇంకుడు గుంతల ద్వారా ఆదా చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి సదుపాయం, టాయిలెట్, రిపేర్సు, వంటగదిలో ఎత్తైన ప్రదేశంలో కూరగాయలు ఉంచాలన్నారు. దోమలు మరియు పాములు రాకుండా తలుపులు కిటికీలు రిపేరు చేయించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారితో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ వారు మీరు ఎక్కడ నిలువ కుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రైడే పాటించాలన్నారు. జిల్లా వైద్య అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలను వెంటనే సిద్ధపరచాలని, యుద్ధ ప్రాతిపదికన అన్ని రిపేర్లు చేయించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు అందుబాటులో లేకపోతే అందుకు అధికారులే బాధ్యులని హెచ్చరించారు. డిసిహెచ్ వారి పరిధిలోని అన్ని జనరేటర్లు వెంటనే రిపేరు చేయించాలన్నారు. వర్షాకాలంలో కరెంటు కోత వల్ల ఆసుపత్రుల్లో అంధకారం ఉండరాదని, జనరేటర్ రిపేరుకు కావలసిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. తదుపరి టిసిఎంఎస్ వారి ద్వారా టెండర్లు పిలిపించి జిల్లాలోని అన్ని ఆసుపత్రిలో గల జనరేటర్లు రిపేర్ చేయిస్తామన్నారు. ఈ సమావేశంలోడి ఆర్ డి ఓ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు , ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ మణెమ్మ, ఈ ఈ పి ఆర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.99కోట్లతో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి ప్రతిపాదనలు

**- నూతన పాలిటెక్నిక్, నవోదయ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి**
**- నియోజకవర్గంలో ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సుముఖత**
**- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకలుగా మార్చేందుకు హామీ**
**- మంత్రి శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్, హెల్త్ సెక్రెటరీలకు అభినందనలు ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.09/ అక్షరం న్యూస్ :** నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావాల్సిన రూ.3.99కోట్ల నిధులకు సంబంధించిన నివేదికను ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశంకు అందించినట్లు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.2.25కోట్లు, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.84లక్షలు, లక్ష్మీదేవిపల్లి ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు రూ.90 లక్షల ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ నిధులతో అదనపు గదులు, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు వెచ్చించనున్నట్లు తెలిపారు. త్వరలో ఈ నిధులు మంజూరు చేసేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం, సుజాతనగర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయి నియోజకవర్గంలో ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలనీ కోరామని, దీనిపై త్వరలో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, ఐతే వీటి ఏర్పాటుకు 60 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ స్థలంకు సంబందించిన వివరాలు అందించాలని మంత్రి కోరారని , పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ రాష్ట్ర హెల్త్ సెక్రటరీకి లేక అందించి అందుకు సంబందించిన వివరాలు స్వయంగా వివరించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు సంబందించిన ప్రక్రియలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. తన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్, హెల్త్ సెక్రెటరీలకు అభినందనలు తెలిపారు.

# వైభవంగా సీత్ల పండుగ ఉత్సవాలు





**- గిరిజన లంబాడి సీట్ల పండగ ఉత్సవాల్లో పాల్గొన్న దాసరి ఉష**

**ఓదెల/ పెద్దపల్లి జులై 09 (అక్షరం న్యూస్ ):** ఓదెల మండలం లంబడితండ గ్రామం లో గిరిజన లంబాడీ కుటుంబాలు తరతరాలుగా జరుపుకుంటున్న సీట్ల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు ఈ ఉత్సవంలో పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పాల్గొని లంబాడి మహిళలతో కలిసి సంతోషంగా గడిపారు.

ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ సిట్ల పండగ సందర్భంగా మహిళలందరూ ఒకచోట చేరి అమ్మవారిని దర్శించుకొని అందరు ఆయురాగ్య ఉండాలని దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో లంబాడి తండ సర్పంచ్ వస్రం నాయక్, నాంసంపల్లీ సర్పంచ్ పోతుగంటి రాజు, లంబాడి గ్రామ అధ్యక్షుడు దేవీలల్, హారిపురం యూత్ మల్లేష్ యాదవ్, షెవినాయక్, మంగా,ఓదెల మండల యూత్ ఉప అధ్యక్షుడు మద్దూరి కుమారస్వామి, బండ నిఖిల్ కుమార్ యాదవ్, బిక్కు నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 09/ అక్షరం న్యూస్ :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం బుద్వేల్ రైల్వే స్టేషన్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలు భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థ, నూతన సీసీ రోడ్డు తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ బస్తీలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో త్వరితగతిన అభివృద్ధి



పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి మేనేజర్ జియా, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, స్ట్రీట్ లైట్స్ నిర్వాహణ అధికారి ఆఫీసర్ సురేందర్, మహేందర్, కిషోర్, ఎన్.జగన్, భరత్, శ్రీకాంత్ రెడ్డి, రామారావు, బాబు, ఆదిముల శేఖర్, రజిత, భాలమణి, డివిజన్ బస్తీ వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609